ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 19, నవంబర్ 2022 | 16 పేజీలు





2లో...

కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే కబర్దార్ .. !

బీజేపీలో చేరితే కేసులు ఉండవు

చేరకపోతే ఈడీ దాడులు

ఇద్దరు ఎంపీల అభినందన సభలో

మంత్రి పువ్వాడ బీజేపీపై ఆగ్రహం

# పోరాటాల గడ్డ ఖమ్మం




## పథకాలు ఘనం.. ప్రచారం శూన్యం

పేదలకు బీమాతో ప్రయోజనాలు

అగాహన కల్పిస్తేనే ఫలితాలు

**రఘునాధపాలెం, ప్రభాతవార్త :** పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పలు బీమా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టింది. అవి ప్రయోజనకంగా ఉన్నప్పటికీ ప్రచార లోపంతో పేదలకు దూరంగా ఉన్నాయి. కనీస బీమా సౌకర్యంతో పాటు వృద్ధాప్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా పింఛన్ వచ్చేలా కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రయోజనాలను కల్పిస్తోంది. ఇందులో ముఖ్యంగా ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్షా బీమా యోజన. అటల్ పింఛన్, జన్ ధన్ యోజన తదితర పథకాలు ఉన్నాయి. వీటిపై అవగాహన లేకపోవడంతో ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. జిల్లాలోని ఆయా బ్యాంకుల్లో లక్షల మంది ఖాతాదారులు ఉన్నారు. ప్రతి బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రారంభించగా ఖాతాదారులకు అవగాహన లేకపోవడం, ప్రచార లోపంతో వాటి ఫలాలను పొందలేకపోతున్నారు.


2లో...







## కేటీపీఎస్‌లో విధేయులకే.. పనులు



శ్రీనివాసుడికే సివిల్ పనుల కాంట్రాక్టు

కుర్చీకే పరిమితమవుతున్న ఉన్నతాధికారి

అవగాహన లేని వారికి పెత్తనం

కేటీపీఎస్ 7వ దశలో అనుచరులకే అవకాశం

చేతులు మారుతున్న లక్షలు

**పాల్వంచ, ప్రభాతవార్త:** "తిలా పాపం... తలా పిడికెడు" అన్నచందంగా ఉంది కేటీపీఎస్ ఏడో దశ సివిల్ పనుల తీరు. తాము చెప్పిన మాటను జవదాటని వారికే టెండర్లు దక్కేలా చేస్తూ అధికారులు వారికి కొమ్ము కాస్తున్నారు. స్థానికంగా ఉండే వారికి అవకాశం ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు స్థానికంగా ఉన్నట్లు ఆధారాలు చూపిస్తూ వారికి టెండర్ వచ్చేంత వరకు కాంట్రాక్టర్లను టెండర్లకు పిలవడం పరిపాటిగా మారిపోయింది. అసలు కేటీపీఎస్ ఏడో దశలో ఉన్న ఉన్నతాధికారి కేవలం కుర్చీకే పరిమితం అయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.

2లో..






16లో...

చట్టం ధిక్కరణలో ఆ మున్సిపాలిటీదే

# అగ్రస్థానం

- తప్పుడు సమాచారంలో వారికి వారే సాటి
- అవినీతి సమాచారం అంతా గుట్టు



## ఆర్‌డీవోగా బాధ్యతలు చేపట్టిన ఆర్.రత్నకళ్యాణి

16లో...



16లో...

-ఫిర్యాదులు నిజం అయితే కఠిన చర్యలు

-గర్భిణీలకు సాధారణ ప్రసవం జరిగేలా చూడాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్

## ఏరియా ఆసుపత్రిలో మెనూ క్రమం తప్పకుండా పాటించాలి

# పథకాలు ఘనం.. ప్రచారం శూన్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

**ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకం....**

ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకం ద్వారా దేశంలోని ప్రతి వ్యక్తికి జీరో అకౌంట్ అందించడం లక్ష్యం. ఎటువంటి డబ్బు జమ చేయకుండా బ్యాంకుల ద్వారా ఈ ఖాతాలను తీయవచ్చు. ఖాతాదారుడికి డెబిట్ కార్డుతో పాటు లావాదేవీలకు అనుగుణంగా రూ. 5 వేల ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం ఉంటుంది. కనీసం 90 రోజులకు ఒకసారి కార్డు ద్వారా లావాదేవీలను నిర్వహించుకోవాలి. ప్రమాదంలో మృతి చెందితే లక్ష రూపాయలు, శాశ్వత వికలాంగులు, అయితే రూ. 30 వేల భీమా వర్తిస్తుంది. ఆరు నెలల ఖాతాల నిర్వహణ సక్రమంగా ఉంటే ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కల్పిస్తారు.

**ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన పథకాలు....**

ఏడాదికి కేవలం రూ. 20 ప్రీమియంతో జీవనజ్యోతి, సురక్షా భీమా యోజన పథకంలో అందుబాటులో ఉంది. 18 ఏళ్ల నుండి 70 ఏళ్ల వృద్ధు లు సైతం ఈ పథకం ద్వారా భీమా నమోదు చేసుకోవచ్చు. ఈ పథకం ద్వారా రూ. 2 లక్షల ప్రమాద భీమా లభిస్తుంది.

**అటల్ పెన్షన్ యోజన పథకం....**

అటల్ పెన్షన్ యోజన పథకం ద్వారా కార్మికులకు, ప్రైవేట్, ఇతర ఉద్యోగాలు చేసే వారికి వృద్ధాప్యంలో ఫించన్ వచ్చే పథకం ఇది. 18 ఏళ్ల నుండి 40 వేళ్ల వరకు ప్రతి ఏడాది వారి వయస్సును బట్టి రూ. 42 నుండి రూ. 210 వరకు ప్రీమియం చెల్లించాలి. ఇలా 20 ఏళ్లు చెల్లిస్తే నెలకు రూ. 5 వేలు పెన్షన్ పొంద వచ్చు. ఈ ఫించన్ పథకంలో లబ్దిదారుడు మృతి చెంది తే ప్రీమియం వడ్డీతో సహా కుటుంబ సభ్యులకు చెల్లిస్తారు.

**ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం....**

ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకంలో భాగంగా ఖాతాదారులు రూ. 436 ప్రతి ఏటా ప్రీమియంగా చెల్లిస్తే రూ. 2 లక్షల వరకు సహజ మరణానికి భీమా వర్తిస్తుంది. పాలసీదారుడు ప్రమాదవశాత్తు మృతి చెందినా, గాయపడినా భీమా వర్తిస్తుంది. ఖాతాదారుడు చేరిన నాటి నుండి ఏటా వారి ఖాతా నుండి ప్రీమియాన్ని మినహాయించుకుంటారు. 18 ఏళ్ల నుండి 50 ఏళ్ల వయస్సున్న ఖాతాదారులు ఇందులో చేరవచ్చు.

# కేటీపీఎస్‌లో విధేయులకే సివిల్ పనులు

**(మొదటి పేజీ తరువాయి..)**

అవగాహన లేకుండానే ఆయన పదవిని అలంకరించి ఉంటారని, అసలు ఏమీ తెలియ కుండానే ఆయన ఉన్నతాధికారి ఎలా అయి ఉంటారోఅంటూ చెప్పకనే చెప్తున్నారు. అసలు కేటీపీఎస్ ఏడో దశలో ఏం జరుగుతుందో కూడా ఆయనకు తెలియదనే చెప్పాలి. ఎందుకంటే ఆయన ఆ అధికారి తన కుర్చీలో కూర్చొని బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన చేసిందేమీ లేదంటున్నారు అధికారులు, ఉద్యోగులు. అయితే ఇందులో ఉన్న కొంతమంది ఆంధ్రా అధికారులు తమకు అనుకూలంగా ఉన్న వారికే, తమ ప్రాంతం వారికే సివిల్ పనులను అప్పగిస్తున్నారని, ఎక్కువ కోడ్ చేసి అందులో కొంచెం వీళ్లు నొక్కేసి దాచుకుంటున్నారు.

పాల్వంచలోని కేటీపీఎస్ ఏడో దశ టీఎస్‌జెన్కో పాల్వంచ సివిల్ విభాగంలో నిర్మాణ దశలో ఉన్న మిగిలిన రైల్వేలైన్ పనులను రైట్స్ సంస్థ నుంచి తొలగించి అధికారులు తమకు అనుకూలంగా ఉన్న ఓ కన్‌స్ట్రక్షన్ సంస్థ యజమాని శ్రీనివాసుడికే ఈ పనులను స్థానికంగా ఉన్న కేటీపీఎస్ సివిల్ అధికారులు ఇచ్చారు. గత ఆరు నెలలుగా టెండర్లకు పిలవ డం, వారి అనుచరులకు పనులు దక్కలేదని తిరిగి ఆరు సార్లు టెండర్లు పిలిచినట్లు తెలుస్తోంది.

**- తమ విధేయులకే సివిల్ పనుల టెండర్...**

ఈ నెల 9వ తేదీన కేటీపీఎస్‌లో టెండర్లను ఓపెన్ చేశారు. ఇక్కడే ఒక పైరవీ కారుడు కేటీపీఎస్‌లో ఏడీఈ సివిల్‌గా విధులు నిర్వ హిస్తూ తనకు అనుకూలమైన విజయవాడ ఏపీ జెన్కో కాంట్రాక్టర్‌ను రంగంలోకి దించి సివిల్ విభాగపు అధికారితో ఆ కాంట్రాక్టర్‌కు వారం క్రితం కేటీపీఎస్‌లో రిజిస్ట్రేషన్ చేయించి స్థానిక కాంట్రాక్టర్లను బెదిరించి రైల్వే టెండర్లు ఏడీఈకి అనుకూలమైన విజయవాడ వారికి వచ్చే విధంగా చేశారు. ఎవరికి అనుమానం రాకుండానే రెండు టెండర్లు లెస్ రేట్లకు కోడ్ చేయించి ఏడీఈ అను కున్న విధంగా ఈ పనులను వారికి అనుకూల వ్యక్తికి దక్కించారు. ఈ విధంగా చేసినందుకు లక్షల రూపాయలు చేతులు మారాయనే చెప్పవచ్చు. ఒకటి కాదు రెండు కాదు కేటీపీఎస్‌లో జరిగే సివిల్ పనులు, మరమ్మతు పనులు ఇలా అన్నింట్లో అధికారులు తమకు అనుకూలమైన వారికి పనులు అప్పగిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు.

**- కేటీపీఎస్ 7వ దశలో అనుచరులకే అవకాశం**

గత నాలుగు నెలలు కేటీపీఎస్ ఏడో దశ వార్షిక మరమ్మతులు పనులు జరిగాయి. అప్పుడు ఈ పనులు నిర్వహించి ఉంటే జెన్కో సమయం ఆదా అయ్యేది. టీఎస్‌జెన్కో నిబంధనల ప్రకారం రూ.30 లక్షల పని చేయాలి అంటే ఇదే రకం పని ఒక సంవత్సరంలో రూ.60 లక్షలకు తగ్గకుండా చేయాలి. అటువంటి నిబంధనలు తప్పించి ఏడీఈ కళ్లల్లో ఆనందం చూడాలని విభాగపు అధికారి ప్రవర్తిస్తున్నారు. కొసమెరుపు ఏంటంటే ఈ రైల్వే పనులు నిర్మాణ దశలో భాగం ఈ పనులను నిర్మాణ అనుభవం కలిగిన వారే చేయాలి కానీ ఇక్కడ సొంత వారి కోసం సంస్థనే నాశనం చేస్తున్నారు. సాధారణంగా ప్రతీ పనికి కనీసం మూడు లేక నాలుగు ధరఖాస్తులు ఉంటేనే ఆ పనులకు సంబంధించిన ధరఖాస్తులు ఓపెన్ చేస్తారు. కానీ ఇక్కడ రెండు ధరఖాస్తులు మాత్రమే ఉన్నాయి. అయిన కూడా ఏడీఈ మనుషులకు అనుకూలంగా టెండర్ల నిర్వహణ జరిగిందని, ఇతరుల ఆరోపణ. ఈ విషయంలో సీఈ ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా సీఈ గారు జరిగిన తప్పును గుర్తించి ఈ పనులను రద్దు చేసి విద్యుత్ సౌధ అధికారులకు అప్పగించి జెన్కోలో అవినీతికి స్థానం లేదని నిరూపించాలని, లేదా సీఎండీ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:**

సమాజంలో ప్రతి ఒక్కరికి విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలు భాండాగారాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించే 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గేయ, గీతాల, పాటల పోటీల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. శశాంక పాల్గొని సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో పుస్తక పఠనం పట్ల అభిరుచి పెంచడం కోసం చేపడుతున్న కార్యకలాపాలు మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థి దశలో పాఠ్యపుస్తకాలకు పరిమితమవుతున్నామని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇతర పుస్తకాలలో చదవడం ద్వారా జ్ఞానం సముపార్జించుకోవచ్చన్నారు. జిల్లాలో వివిధ మండలాలలో గుర్తించిన 11 గ్రంథాలయాలను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, పాలక మండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, కందుల ప్రేమ్ కుమార్, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పొలసాని వీణకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**

కేయూ జంతుశాస్త్ర విభాగ పరిశోధకురాలు పొలసాని వీణకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ పొలసాని వీణ స్టడీస్ ఆన్ ఫిష్ ఫౌన ఆఫ్ సర్టెన్‌లేక్స్ ఇన్ రిలేషన్ టు సీజనల్ వేరియేషన్స్ ఆఫ్ థైర్ ప్రొడక్టివిటి అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.బెనర్జి పర్యవేక్షణలో పూర్తిచేశారు. వరంగల్‌కు చెందిన డాక్టర్ పొలసాని వీణ ప్రస్తుతం టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ వరంగల్‌నందు జంతుశాస్త్ర విభాగంలో సహాయ అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## పొలిటికల్‌సైన్స్ విభాగ పరిశోధకుడు బదవాత్ రాజుకు డాక్టరేట్

కేయూ పొలిటికల్ సైన్స్ విభాగ పరిశోధకకుడు బదవాత్‌రాజుకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రాజు ట్రైబల్ డెవలప్‌మెంట్ పాలసీ ఇన్ వరంగల్ అండ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ విత్ రెఫరెన్స్ టు వాటర్ సప్లయ్ అండ్ సానిటేషన్ పాలసీస్-ఎ స్టడీ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య సిహెచ్.దినేష్‌కుమార్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు ఆయనను అభినందించారు.

# పోరాటాలగడ్డ ఖమ్మం

**సత్తుపల్లి, నవంబర్ 18 ,ప్రభాతవార్త:**

ఖమ్మంజిల్లా పోరాటాలకు పెట్టింది పేరని, ఇలాంటి జిల్లాలో కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న బీజేపీని కబర్దార్ అని రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ హెచ్చరించారు. సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీంగ్ కళాశాల అధిపతి, టీటీడీ సభ్యులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, ఖమ్మం గ్రానైట్ అధినేత రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవిచంద్రలకు అభినందన సభ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎవమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు రూ. 12 కోట్లతో వేసిన రైల్వే నిర్మాణానికి రాష్ట్రం నుంచి సింగరేణి రూ. 900 కోట్లు కేటాయించగా, కేంద్రం మాత్రం రూ. 300 కోట్లు ఇచ్చిందని, ఈ రైల్వే లైన్ ప్రారంభానికి కేంద్రం వర్చ్యువల్‌గా ప్రారంభించిందే తప్ప స్థానిక ఎమ్మెల్యేని, ఎంపీని, ఎవరినీ పిలవకుండా బాధ్యతా రాహిత్యంగా బీజేపీ వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 10వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు నిర్మించి ఖమ్మం జిల్లాకు సాగు నీరు అందించి భూములను సస్యశ్యామలం చేయనుందని, ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇద్దరు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రలకు ఎంపీ పధవులు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు మంత్రి పువ్వాడ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పధకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి ముందు చూపున్న మహా వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు అన్నారు. ఒక్క జిల్లాకు రెండు ఎంపీ పధవులు ఇచ్చిన చరిత్ర గతంలో ఎన్నడూ లేదని, ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో రైతు బంధు, కళ్యాణలక్ష్మీ,పలు సంక్షేమ పధకాలు అమలు జరుగుతున్న తీరును పలు సార్లు పార్లమెంట్‌లో చర్చించానని, ఈ పధకాల పట్ల ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంపీలు సైతం ఆశ్చర్య పోతున్నారని ఆయన అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని 118 గ్రామ పంచాయతీలలో పంచాయతీలను అభివృద్ది చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులతోనే కాకుండా తన సొంత నిధులతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనలు, సలహాల మేరకు ప్రజలకు కావాల్సిన పనులు తన ఆరేళ్ల పధవీ కాలంలో చేస్తానని నూతనంగా ఎంపీ పధవి చేపట్టిన సన్మాన గ్రహీత డా. బండి పార్థసారథిరెడ్డి అన్నారు. తాను నాలుగ దశాబ్దాలుగా పారిశ్రామిక రంగంలో కొనసాగుతున్నాని,సీఎం తనను గుర్తించి ఎంపీ పధవి ఇచ్చినందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. నా ఆరేళ్ల పధవీ కాలంలో ఒక ప్రణాళిక పద్దతిలో పనులు చేయడానికి తాను ఇప్పటి నుంచే కృషి చేస్తానని ఈ సందదర్భంగా తెలియజేశారు. రాష్ట్రంలో మిషన్ కాకతీయ చెరువులు చేపట్టకముందు ఎకరం రూ. 3 లక్షలు ధర ఉండేదని,మిషన్ కాకతీయ పనులు చేపట్టిన తరువాత ఇప్పుడు ఎకరం రూ. 30 లక్షలకు చేరిందని, తన హెటిరో డ్రగ్ సంస్థ అమెరికాలో 400 మంది ఉద్యోగాలు చేస్తూ ఉ పాధి పొందుతున్నారని, ఏడాదికి రూ. 8 కోట్ల వేతనంతో ఉద్యోగాలు చేస్తున్నారని యువత మంచిగా చదువుకొని తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని యువతి,యువకులకు పార్థసారధిరెడ్డి హితవు పలికారు. తన చిరకాల కోరిక సత్తుపల్లిలో చేయాల్సి ఒకటి మిగిలి పోయిందని, అది శ్రీరామ్ ప్రాజెక్టు నుంచి ఈ ప్రాంతంలో రెండేళ్లలో ప్రతి కాలువకు గోదావరి నీరు మళ్లించిఈ ప్రాతంలో భూములకు సాగునీరు అందిస్తానని, తద్వారా ఎకరాకు రూ. 1 కోటి విలువ పెరుగుతుందని అన్నారు. భూములను ఇష్టానుసారంగా ఎవరూ అమ్ముకోవద్దని రైతులకు సూచించారు. సత్తుపల్లి ఎ మ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లికే సూర్యుడని, అభివృద్ధి ప్రధాత, డైనమిక్ లీడర్ అని మరో సన్మాన గ్రహిత వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఎమ్మెల్యే సండ్ర పిలుపు మేరకు వేలాదిగా తరలి వచ్చిన ప్రజలను చూస్తుంటే 2023 ఎన్నికల నగరా మ్రోగినట్లు అనిపిస్తుందని రానున్న ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 ఎమ్మెల్యే స్థానాలు టీఆర్ఎస్ ఖాతాలో జమ చేసి సిఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని రవిచంద్ర అన్నారు. ఫార్మాకి దేశ వ్యాప్తంగా కరోనా సమయంలో గుర్తింపు తీసుకొచ్చిన హెటిరో డ్రగ్ అధినేత బండి పార్థసారథిరెడ్డి, గ్రానైట్‌కు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన వద్దిరాజు రవిచంద్రలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి ఎంపీ పధవులకు ఇచ్చినందుకు గాను జిల్లాను మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ స ందర్భంగా ఎంపీలకు సూచించారు. కరోనా కష్ట కాలంలో ఎంతో మంది ప్రాణాలను రక్షించిన హెటిరో డ్రగ్ అధినేత, ఎంపీ బండి పార్థ సారధిరెడ్డి సేవలు ఎంతో విలువైనవని సభ అధ్యక్షుడు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కొనియాడారు. ఈ నియోజకవర్గంలోని కందుకూరు గ్రామానికి చెందిన బండి పార్థసారథిరెడ్డి తన చదువుకున్న జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉందని,దానిని మరమ్మతుల చేయించాలని, సత్తుపల్లిలో జిల్లా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, కందుకూరులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎంపీ బండి పార్థసారథిరెడ్డిని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతు సమన్వయ కన్వీనర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధు, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, రాముల్ నాయక్, క ందాల ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డీసీసీబీ చైర్మన్ చండ్ల గుండ్ల కృష్ణయ్య, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మర్ ఎస్. హరికృష్ణారెడ్డి, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్స్ మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్ చాంద్‌పాషా,అద్దంకి అనీల్, దూదిపాల రాంబాబు, పలువురు ప్రజా ప్రతినిధులు టీఆర్ఎస్ నాయకులు, అభిమానులునియోజకవర్గంలో ఐదు మండలాల నుంచి ఈ సన్మాన సభకు వేలాదిగా ప్రజలు తరలి వచ్చారు.

# ముగ్గురు మావోయిస్టు మిలీషియా సభ్యులు అరెస్టు

**-వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్ .జీ**

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ - తెలంగాణ సరిహద్దులోని పూసుగుప్ప అటవీ ప్రాంతంలో జిల్లా పోలీసులు, సిఆర్‌పిఎఫ్ 141, 81 బెటాలియన్ పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో నిషేధిత మావోయిస్టులు పార్టీ మిలీషియా సభ్యులు తారసపడడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మడివి ఉంగ, కొవాసి ఇడమ, మడివి ఉండ, అను ముగ్గురు ఛత్తీస్‌ఘడ్‌లోని రాంపురం, ఉట్లపల్లి గ్రామాలకు చెందిన వారుగా తెలిసింది. వీరు గత మూడు సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీ పూజారి కాంకేర్ (ఆర్‌పీసీ) మిలీషియా సభ్యులుగా పనిచేస్త, తెలంగాణ మావోయిస్టు అగ్ర నాయకుల ఆదేశాల ప్రకారం సమీప గ్రామాలలోని గ్రామస్తులను బెదిరించి కూరగాయలు, నిత్యావసర సరుకులు వసూలు చేయడంతో పాటు పార్టీ ఫండ్ పేరిట బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు వెల్లడించారు. కూంబింగ్‌కు వెళ్ళే పోలీసులనే లక్ష్యంగా చేసుకుని అడవుల్లో ఆదివాసీ పోడు భూముల్లో బూబి ట్రాప్స్, ప్రెషర్‌మైన్స్ అమర్చడం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. గత రెండేళ్ళ క్రితం పూసుగుప్ప అటవీ ప్రాంతంలో పోలీసులను హతమార్చాలనే లక్ష్యంతో ప్రెషర్‌బాంబులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిఆర్‌పీఎఫ్ క్యాంపు బలగాలను లక్ష్యంగా చేసుకుని ప్రెషన్‌మైన్స్‌లను ఏర్పాటు చేసినట్లు విచారణలో వెల్లడించాలని ఎస్పీ తెలిపారు. అడవిలో అమర్చిన మందుపాతరలను వెలసి తీసి ఇటీవల దాని ప్రభావంతో గాయపడిన ఆవుకి చికిత్సలు అందించిన సిఆర్‌పీఎఫ్, పోలీసు చర్యల పట్ల పలువురు ఆదివాసీలు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఆదివాసీ జీవితాల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మావోయిస్టు పార్టీ, మిలీషియా సభ్యులపైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీ.ఐ బి.అశోక్, సిఆర్‌పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌పై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సలోమి ఆద్వర్యంలో ఏఎస్ఆర్ సెక్టార్, భద్రాచలం సెక్టారన, నర్సాపురం సెక్టార్‌లోని పనిచేస్తున్న అంగన్‌వాడీ టీకర్‌లకు నర్సాపురం రైతు వేదిక వద్ద ఎన్‌హెచ్‌టిఎస్ యాప్‌పై శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో సలోమీ మాట్లాడుతూ .. ప్రతి రోజు అటెండెన్స్ చేయాల్సిన రిజిస్టేషన్, అంగన్‌వాడీల ఇన్‌ఫుడ్ మిషన్ ఎఫ్‌సిఆర్, ఎస్ఎస్ఎఫ్‌పీ అనే 7 రకాల అంశాలపై ఈ వైపులో ఎలా నమోదు చేయాలనే విషయంపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. అంగన్‌వాడీ టీచర్లల సెల్‌ఫోన్‌లో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేసి 7 అంశాలను ఎలా ఆన్‌లైన్ చేయాలో వివరింఆరు. ఈ కార్యక్రమంలో పోషణ్‌అభియాన్ టీం, కల్పన, సూపర్‌వైజర్‌లు సావిత్రి, మణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల ప్రత్యేక అధికారిణిగా సులోచన రాణి శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం, అచ్యుతాపురం గ్రామపంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి, జీసీఎస్ ఏపీవో సుకన్యతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఇంక్కుడుగుంత పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, దళిత బంధు అమలు, పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతులు తదితర కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు.

## దేవుడి గుడిలో పార్టీ మీటింగులు తగదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయం, దుమ్ముగూడెం ముత్యాలమ్మవారి దేవాలయంలో కొందరు రాజకీయ పార్టీ నాయకులు మీటింగ్‌లు నిర్వహించుకోవడం సరైన పద్ధతి కాదని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపన అధ్యక్షులు జెట్టి వెంకటరాజు అన్నారు. ఆ సంఘం సమావేశం డబ్ల్యూఎల్.రేగుబల్లిలో నాగమల్లేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దేవాలయాల్లోని రాజకీయ సమావేశాలకు తావు లేకుండా చూడాలని, సమావేశం నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 22న దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిబిరం

వైరా,నవంబర్18,ప్రభాతవార్త:

తెలంగాణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈ నెల22న ఉచితంగా ఉపకరణాల పంపిణీకి ప్రత్యేక శిబిరాన్ని ఖమ్మం నయాబజార్ హైస్కూల్ నందు ఏర్పాటు చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. వైరా మండలంలోని 0 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దివ్యాంగులు పాల్గొనుటకు అర్హులని, వెళ్లే వారు తండ్రి, తల్లి ఆ విద్యార్థిని తీసుకొని ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫొటోలు, ఆధార్ ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, సదరన్ సర్టిఫికెట్, ప్రభుత్వ వైద్యుని దగ్గర 40% కన్నా ఎక్కువ వైకల్యం ధృవీకరణ పత్రం తీసుకు వెళ్లాలని అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు అర్హత కలిగిన విద్యార్థులు శిబిరానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులకి మధ్యాహ్నం బోజన సదుపాయంతో పాటు వారి వెంట ఎస్కార్ట్‌గా వచ్చిన ఒకరికి బస్సు చార్జీలు చెల్లించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9963577260, 8978100160 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## దివ్యాంగునికి ట్రైసైకిల్ అందజేత



వైరా,నవంబర్18,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగునికి ట్రైసైకిల్‌ను కొణతాలపల్లి సుబ్బారావు, కోటేశ్వరి మనువడు లోహితాక్ష జన్మదిన సందర్భంగా రామకృష్ణకు ట్రైసైకిల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, చింతోజు నాగేశ్వరరావు, సభ్యులు వజినేపల్లి చక్రవర్తి, కాటేపల్లి రామకృష్ణ, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## సాతానిగూడెంలో హోంగార్డు మృతి

కామేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:



సాతానిగూడెం గ్రామానికి చెందిన హోంగార్డు కాంపాటి వెంకటేశ్వర్లు (55) శుక్రవారం మృతి చెందారు. అందుకు సంబంధించిన వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం మేరకు ఇలా ఉన్నాయి. వెంకటేశ్వర్లు గత 20 సంవత్సరాల నుండి హోం గార్డుగా నిధులు నిర్వహిస్తున్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధవడుతున్నాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, నలుగురు కుమార్తెలు కలరు. కాంపాటి మృతదేహంపై అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మామిడాల రవి, దొంగల నగేష్, దొంగల ప్రవీణ్, దొంగల బాలస్వామి, ఏర్పుల కిషోర్, మామిడాల సురేష్, కొండమీద రవి, కొండమీది వీరభద్ర, పరిక రవిలు పాల్గొని నివాళులర్పించారు.

# నేరాలు-దారుణాలు

## ముువ్వా కృష్ణయ్య మృతిపట్ల సంతాపం



పెనుబల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు పెద్దనాన్న మువ్వా కృష్ణయ్య శుక్రవారం మృతిచెందారు. వారి పార్ధీవదేహానికి మువ్వా విజయ్‌బాబు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, నాయకులు ఇమ్మనేని ప్రసాదరావు, దొడ్డా శ్రీనివాసరావు, మానస నాని, మువ్వా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ పథకాలు చేరవేయుటంలో సఫలం



తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త :

రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయుటలో వ్యవసాయ శాఖాధికారులు సఫలీకృతమౌతున్నారని మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామిరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెంలో మాట్లాడుతూ... వ్యవసాయ విస్తరణాధికారుల సహకారంతో సర్వే నెంబర్ ఆధారంగా క్రాప్ బుకింగ్‌తో పాటు మండల వ్యాప్తంగా వరి,పత్తి,పెసర, మిర్చి పంటలను క్షేత్రస్ధాయిలోసందర్శించి జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. రైతు భీమా పథకం ద్వారా మరణించిన రైతు కుటుంబానికి భీమా పరిహారం రూ. 5లోలు అందించుటలో పంట కల్లాల నిర్మాణంలోనూ జిల్లాలోనే ప్రథమ స్ధానంలో ఉన్నామని తెలిపారు. రైతుబంధు, పీఎం కిసాన్ ధరఖాస్తులను ఆన్‌లైన్ చేసూనత ఈకేవెసీలో అగ్రస్ధానంలో నిలిచిమని పేర్కొన్నారు. 500ల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు, మరో 500లఎకరాల్లో సాగుకు కొత్త ధరఖాస్తులను స్వీకరించి రైతులకి అవగాహన కల్పిస్తున్నామన్నారు. క్షేత్రస్ధాయిలో పంటలను పరిశీలించి తెగులు, పురుగుల నివారణకు అవగాహన పీఎస్‌బి, నత్రజని, పచ్చిరొట్ట వాడకంపై డెమోలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ప్రదీప్, రచన, బాలకృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.

## బచ్చోడును మండల కేంద్రంగా ప్రకటించాలి



తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త :

భౌగోళిక, పరిపాలన పరంగా రవాణా సౌకర్యం ఉన్న బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రం చేయాలని సాధన కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా బచ్చోడుని మండల కేంద్రంగా ప్రకటించాలని మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలెక్టర్లకి అనేకసార్లు వినతులు అందించామన్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను, మండలాలను ప్రకటించిందని సూర్యపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం జిల్లాలకు ప్రధాన కేంద్రమైన బచ్చోడుని మండలం చేయాలని విజ్ఞప్తిచేశారు. బచ్చోడును మండల కేంద్రం చేసే ప్రభుత్వం కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వ భూమితో ఉందని, విరాళంగా అందించుటకు గ్రామస్థులు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ మంచి దయాకర్, తిమ్మిడి హన్మమంతరావు, అంగిరేకుల నర్సయ్య, వెంకన్న, గొర్రెపాటి రమేష్, మల్లికార్జున్, మల్లయ్య, శ్రీనివాసరావు,బింగి రమేష్, ధర్మచారి, అంజయ్య, బోళ్ళ వెంకట్రావ్, కమిట సభ్యులు పాల్గొన్నారు.




## భద్రాచలంటౌన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ నూతన ఎస్సైగా శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన శివరామకృష్ణ బదిలీపై కొమరారం పోలీసుస్టేషన్‌లో విధుల్లో చేరారు. కాగా శ్రీకాంత్ జూలూరుపాడు పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా రెండు సంవత్సరాలు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ ఐపీఎస్, సీ.ఐ నాగరాజురెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## బిజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గునూరు రమణ

చర్ల, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గునూరు రమణను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బిజేపీ సిద్ధాంతం, ఆదర్శాలకు పునరంకితమై, నీతి, నిజాయతీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని తగిన సమయం ఇచ్చి మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలందరికి సమన్వయం చేస్తూ జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి, మరింత విస్తరిస్తారని జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్ని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి

### -ఏఐటీయూసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచల గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని గ్రామపంచాయతీ యూడిసికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయికుమార్ మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, రెక్క ఆడితే గానీ డొక్కడనా కార్మికులకు రెండు నెలలుగా పెండింగ్లో జీతాలను ఆపటం ప్రభుత్వం ఆలోచించాలని వెంటనే జీతాలను విడుదల చేయాలని అన్నారు. నెలవారీ శానిటేషన్ కిట్లను కూడా ఇవ్వాలని కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా సానిటేషన్ కిట్లు ప్రతినెల తప్పకుండా ఇవ్వాలని అన్నారు. ఈనెల 20న జరిగే తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరుగుతుందని, ఈ మహాసభలో భద్రాచలం గ్రామపంచాయతీ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ రాయల రాములు, పొలిశెట్టి శ్రీనివాస్, గుందా చెన్నకేశవ, మంద వెంకటేశ్వర్లు, చంచల శ్రీను, కిరణ్, రాయల సాయి, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి 20 కుటుంబాలు చేరిక

### -భద్రాచలం ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

### -ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం ప్రభాతవార్త:



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్ల మండలం, బోధనెల్లి గ్రామపంచాయతీకి చెందిన సిపిఎం, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు భద్రాచల శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేసి, ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలైనటువంటి టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు దేశాన్ని ఒక పార్టీ రాష్ట్రాన్ని దోచుకోవటం తప్ప ఈ ప్రాంత ప్రజల యొక్క అభివృద్ధి గాని, ప్రాంత ప్రజల శ్రేయస్సు గాని కోరుకోవడం లేదని, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధిని మాటలలో తప్ప పనులు చేయటంలో ఈ రెండు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, ఇక్కడి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే జరుగుతుంది అని ఆయన అన్నారు.

## ఎంపీ అరవింద్ ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం -బీజేపీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ నేతలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజేపీ భద్రాచలం మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు అన్నారు. నిరసనగా స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఒక పార్లమెంట్ సభ్యుడి ఇంటిపై రాళ్ళ వర్షం కురిపించి ఇంటిలోని సామాగ్రిని పూర్తిగా ధ్వంసం చేశారని, ఎంపీ తల్లిదండ్రులు, చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురియ్యారని, వారు ఎంత బ్రతిమిలాడినా వృద్ధులని చూడకుండా భయభ్రాంతులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటిపై దాడి చేసిన టిఆర్ఎస్ పార్టీ నేతలపై పోలీసులు వెంటనే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడి విషయంలో ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సూరత్ సుదర్శన్, సీనియర్ నాయకులు పీ.సీ.కేశవ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ముర్రుముచ్చు జయరాజు, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీహరి, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి తలసాని శ్రీనివాస్, యువమోర్చా నాయకులు మూలిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, సాయిలక్ష్మణ్, సాయిగోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల అధ్యక్షుడిగా సాయి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బీజేపీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడిగా బీరక సాయిను పార్టీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) నియమిస్తూ నియామక పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తనకు మండల అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఎదుగుదలకు పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన గురువు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాంనాయక్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. అలాగే తనకు సహకరించిన మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, మహిళా నాయకురాలు మొరంపల్లి బంజర సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, బాలునాయక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నాకు మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు. రాబోయే జనరల్ ఎలక్షన్‌లో 2023లో పార్టీని అధికారానికి తీసుకురావటానికి నా వంతు కృషి చేస్తాను అని పేర్కొన్నారు.

## నేరపరిశోదన ప్రక్రియలో సీసీల పాత్ర కీలకం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ ఐపీఎస్ బస్‌స్టాండ్‌లో సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. దీనివల్ల బస్ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలిగిన పరిశీలించు కోవడానికి వీలవుతుందని తెలిపారు. దొంగతనాలు, జేబు దొంగతనాలు, మిస్సింగ్ కేసులను చేదించడానికి నేర పరిశోధనలో ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజురెడ్డి, ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నాయకుడి మృతిపట్ల పలువురు సంతాపం

### -నివాళులు అర్పించిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలో గురువారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామానికి చెందిన బిఎస్పీ డివిజన్ నాయకులు చెన్నం నాగరాజు మృతదేహాన్ని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం ఆయన స్వగ్రామం చిన్నబండిరేవు గ్రామం వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కణితి రాముడు, జానిపాషా, మడకం రామారావు, మోతుకూరి శ్రీకాంత్, తదితరులు నాగరాజు భౌతికకాయానికి



నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

### -నాగరాజు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

### -బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ హామీ

రోడ్డు ప్రమాదంలో అకాల మృతిచెందిన చెన్నం నాగరాజు కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఫోన్ ద్వారా ఆ కుటుంబానికి హామీ ఇచ్చినట్లు బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ ఇర్ప కామరాజు, నియోజకవర్గ అధ్యక్షులు సోడి వీరస్వామిలు తెలిపారు. చెన్నం నాగరాజు మృతదేహాన్ని శుక్రవారం సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. బిఎస్పీ అభివృద్ధికి నాగరాజు ఎనలేని కృషి చేశారని, నాగరాజు లేని లోటు తీరనిదని వారు ఆవేదన చెందారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో మండల అధ్యక్షులు సరియం భీం, ఉమ్మడి పలువురు బిఎస్పీ నాయకులు, చేరో సభ్యులు, పీసీపీఏ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సస్యరక్షణ చర్యలతో మిర్చిలో తామర, ఇతర తెగుళ్ల నివారణ

- రైతులు విచ్చలవిడిగా మందులు పిచికారి చెయవద్దు - బయో మందులు వాడవద్దు, - చేను గట్టుమీద కలుపు లేకుండా చేసుకోవాలి



కామేపల్లి, ప్రభాతవార్త: రైతులు సస్యరక్షణ చర్యలను చేపట్టడంతో మిర్చిలో తామర, ఇతర తెగుళ్ళను నివారించవచ్చునని ఏవో బి.తారాదేవి,జడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌నాయక్ కుమార్

నాయక్ అన్నారు.కామేపల్లి రైతు వేదికతో పాటు మండల పరిధిలోని మద్దులపల్లి, ముచ్చెర్ల, పాతలింగాల, పొన్నెకల్ రైతువేదికలలో మిరప ఫైరులో తామరపురుగు, ఇతర తెగుళ్ళ గురించి రైతులకు సస్యరక్షణ చర్యలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీపై ఇచ్చే ఆయిల్ పామ్ మొక్కలకు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సలహాలు,సూచనలు చేశారు.మిరపలో తామరపురుగుల నివారణకు పిప్రోనిల్ 2మిల్లీ లీటర్ లైదా స్పైన్ టోరం 1మిల్లి లీటర్ లేదా సైయాన్ ట్రానిలిప్రోల్ 1.2మిల్లిలీటర్ లేదా స్పైనోశాడ్ 0.25మిల్లి లీటర్ లేదా ఎసిటమిప్రిడ్ 0.2గ్రాములు లేదా థయాక్లోప్రిడ్0.6గ్రాములు లేదా ఇమామెక్టినిక్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటిలో కలిసి ఆకుల క్రింది భాగం తడిసేలా పిచికారి చేయాలని, మిరపలో నల్లతామర పురుగు ఆశించడం గమనించడమైనదని,నివారణకు జీవనియంత్రణ శిలీంద్రాలైన బవేరియా బసియానా లేదా లేకనిసిలియం లెకాని 5గ్రాములు లేదా 5మిల్లి లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.తామర పురుగులు గ్రుడ్డు పెట్టకుండా వేపనూనె 10000 పీపీఎం 3మిల్లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పురుగుల మందులు ఫిప్రోనిల్0.2గ్రాములు లేదా సైయాన్ ట్రానిలిప్రోల్ 1.2మిల్లి లీటర్ లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్+ఫిప్రోనిల్ 0.2గ్రాములు లీటరు నీటిలో కలిపి మార్చి 4రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని, చేను గట్టుమీద కలుపు లేకుండా చేసుకోవాలని కోరారు. తుత్తూరుబెండ, వయ్యారి భామ మీద ఈ నల్ల తామర పురుగు ఆవాసం ఏర్పాటు చేసుకుంటుంది.ఈ నల్ల తామర పురుగు అప్పుడే ఏర్పడిన పూతలో పిప్పొడి తినటం వలన పూత నుండి కాయలు ఏర్పడవు. గత సంవత్సరం ఒక్కొక్క పూతలో 15 నుండి 20 పురుగులు గమనించటం జరిగింది.నివారణకు రైతులు విచ్చలవిడిగా మందులు పిచికారి చెయవద్దు, బయో మందులు వాడవద్దు, ఒక ఎకరాకు 25 నుండి 30నీలిరంగు జిగురు అట్టాలు సామూహికంగా మిరప మొక్కకు ఒక అడుగు ఎత్తులో పెట్టుకోవాలని, దీని వలన నల్ల తామర పురుగు నీలిరంగుకి ఆకర్షణకు వచ్చి దానికి అదుకుంటుంది. 2,3మందులు కలిపి కొట్టవద్దు.... మిరపలో పొగాకు లద్దె పురుగు నివారణకు థయోడికార్బ్1గ్రాము లేదా నోవల్యూరాన్ 0.75మిల్లి లీటరు లేదా ఫ్లూబెండామైడ్0.4గ్రాములు మందును లీటరు వీటికి కలిపి పిచికారి చేయాలని, ప్రస్తుతం బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది.నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రాములు, స్ట్రెప్టోస్ట్రెసైక్లినిక్ 1గ్రామును 10లీటర్ల నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవదిలో రెండుసార్లు పిచికారి చేయాలని, మిరపలో వేరుకుళ్ళు/ఎండు తెగులు సోకినట్లయి తే నివారణకు 3గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లీట్రఉ నటికి కలిపి పూర్తిగారినత తడిచేటట్లు పిచికారి చేయాలని కోరారు. పొన్నెకల్ రైతు వేదిక సమావేశంలో కూడా జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌నాయక్, ఏ.వో బి తారాదేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు బి.మహేష్, బి.జగదీశ్వర్, పి.వేదిత, కె.ప్రతిభ, జి.ఉష, రైతులు అజ్మీరా కిషన్, ఏపూరి పాపారావు, కొనకంచి శంకర్ తదితరులు

## మన బడి పనులకు శ్రీకారం

కామేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త: కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా వంటగది నిర్మాణ పనులకు సర్పంచ్ ధారావత్ రాంజీనాయక్, ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, పంచాయితీ సెక్రటరీ డి.రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ బి.నానులు శుక్రవారం శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.దేవ్‌సింగ్, బి .శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ డైరెక్టర్‌ను అభినందించిన జోగారావు



కొత్తగూడెం టౌన్, నవంబర్ 18 - ప్రభాతవార్త: సింగరేణి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఎంతో కృషి చేసిన రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుకు జీఎస్ఆర్ ట్రస్టు కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి కార్యాలయంలోకలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వర్సా లక్ష్మణ్, రాము, పాపారావు, కల్యాణ్, ఆంజనేయులు, భాస్కర్, సునీల్, రవీందర్, ఉప్ప స్వామిలు పాల్గొ న్నారు.

## పొంగులేటికి ఒకన్యాయం ఇతరులకు మరో న్యాయమా.?

కొత్తగూడెం టౌన్, నవంబర్ 18 - ప్రభాతవార్త: ప్రజా నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా.? అంటూ పొంగులేటి అభిమానులు తాండ్ర నాగబాబు ఆధ్వర్యంలో కమిషనర్ నవీన్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత నెల 28న మాజీ ఎంపీ పొంగులేటి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫ్లెక్సీలను టీఆర్ఎస్ నాయకులు, పొంగులేటి అభిమానులు కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో ఏర్పాటు చేశారని, ఆ ఫ్లెక్సీలను కొత్తగూడెంలో ఓ ప్రజాప్రతినిధి మున్సిపల్ అధికారులకు చెప్పి ఫ్లెక్సీలను తొలగించారని, కానీ రోజు గౌరవ ప్రధమైన హోదాలో ఉన్న అదే ప్రజా ప్రతినిధి పోస్టాఫీస్ సెంటర్‌తో పాటు మరికొన్ని సెంటర్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, యువత కోరుకునే క్రీడల కోసం పొంగులేటి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కనిపించడం లేదా.. ఇది ఎక్కడి న్యాయం అంటూ నిలదీశారు. వెంటనే వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారెడ్ల నరసింహారెడ్డి, దుర్గరాశి సతీష్, కలకోటి రాజు, నిరంజన్‌రెడ్డి, పంతంగి రామకృష్ణ, అడప నవీన్‌కుమార్, పండు, చింటూ, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జూలూరుపాడు, నవంబర్ 18 - ప్రభాతవార్త: మండలంలోని జూలూరుపాడు, అన్నారుపాడు సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం మరమ్మతులు దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల ఏఈ సోమనపల్లి సతీస్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా కరెంట్ నిలుపుదల ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సింగరేణి ప్రజా సంబంధాలు మరింత పరిపుష్టం చేయాలి




కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త: దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమలతో పోల్చితే సింగరేణి సంస్థలో మంచి పనితీరుతో పాటు అద్భుతమైన ప్రజా సంబంధాల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, వీటిని మరింత పరిపుష్టం చేసేందుకు యాజమాన్యం అన్ని సౌకర్యాలను కమ్యూనికేషన్ సెల్స్‌కు కల్పిస్తోందని, ప్రజా సంబంధాలశాఖ మరింత మెరుగైన పనితీరుతో కంపెనీకి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని జీఎం కో ఆర్డినేషన్ సురేష్, జీఎం మార్కెటింగ్ సూర్యనారాయణలు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన అన్ని ఏరియాల కమ్యూనికేషన్ సెల్స్ సమీక్షా సమావేశంలో వారు పాల్గొని కార్యకలాపాలను సమీక్షించారు. సింగరేణి సంస్థ రోజువారి కార్యక్రమాలు, సంక్షేమం, ఉత్పత్తి తదితర అంశాలపై నిత్యం సగటున 100కు పైగా వార్తలు ప్రచురితమవుతున్నాయని, ముఖ్యంగా కంపెనీ అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలు, సీఎస్ఆర్ కార్యక్రమాలపై మరింత దృష్టి సారించాలన్నారు. కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ల పనితీరు మెరుగు పర్చుకోవడానికి రూపొందించిన సమాచార వారధి హ్యాండ్‌బుక్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ పీవో శ్రీకాంత్, అడ్వైజర్ గణాశంకర్ పూజారి, అన్ని ఏరియాల కమ్యూనికేషన్ సెల్స్ అధికారులు, కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## కంటి న్యూస్‌మైనర్ యంత్రం ప్రవేశంపట్ల హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగని నందు కంటిన్యూస్ మైనర్ యంత్రాన్ని ప్రవేశపెట్టడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం మైన్ అధికారుల పర్యవేక్షణలో ఎస్ఎంఎస్ యాజమాన్యం కంటిన్యూస్ మైనర్ యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మైన్‌లో ప్రవశపెట్టారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ తేజేష్, కారం శ్రీనివాస్, ప్రసాద్, పాండురంగయ్య, గంగారాం, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



బోనకల్, నవంబర్ 18, ప్రభాతవార్త : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కలకోట రెవిన్యూ పరిధిలోని కలకోట, రాయన్నపేట గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావుతో కలిసి సర్పంచ్‌లు యంగల దయామణి, కిన్నెర వాణిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ చావహరిత, సీఈవో మల్లిఖార్జున్, అమరయ్య, రామకృష్ణ, ప్రభాకర్, కలకోట, రాయన్నపేట రైతులు చావా లక్ష్మణరావు, మోహన్‌రావు, అప్పారావు, ఇటికాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న పాలకులు




బోనకల్, నవంబర్ 18, ప్రభాతవార్త : పాలకులే కార్మికుల శ్రమ దోపిడీ చేస్తే ఎవ్వరికి చెప్పుకోవాలని ఏఐటీయుసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. బోనకల్ మండల కేంద్రంలో సాధనపల్లి అమరనాథ్ అధ్యక్షతన జరిగిన ఏఐటీయుసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతం కార్మికుల శ్రమ దోపిడ గురౌతున్నారని, ఆ శ్రమ దోపిడీకి పాలకులే ఊతం ఇవ్వడం ఎంతవరకు సబబు అన్నారు. 8గంటల పని విధానం కొరకు జరిగిన పోరాటంలో ఎర్రజెండా ఆవిర్భవించిందని, ఆ పోరాట చిహ్నంగానే ప్రపంచ వ్యాప్తంగా మే డే ఉత్సవాలు నిర్వహిస్తారని ఆ పోరాటాన్ని కూడా అపహాస్యం చేసే విధంగా మోడీ పని గంటల విధానాన్ని మారునప చేశారన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే విధంగా చట్టాలను 4లేబర్ కోడ్‌లుగా మార్పు చేసి విమర్శించారు. రాబోయే రోజుల్లో కాఇర్మకుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 27,28,29వ తేదీలలో యాదాద్రిలో జరిగే ఏఐటీయుసీ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, బొమ్మినేని కొండల్‌రావు, అకేనా పవన్, షేక్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 22న దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిబిరం

కామేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త: ఈ నెల 22న దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కామేపల్లి మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు.ఖమ్మం నయాబజార్ పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దివ్యాంగులకు వైద్య పరీక్షలు చేసి ఉపకరణాలు అవసరమైన వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని గ్రామాల నుండి 0-18లోపు వారు ఈ శిబిరంలో పాల్గొనాలని కోరారు.ఈ విషయమై పాఠశాల హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ సదవకాశాన్ని దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఐఈఆర్పీ ఎం.అనితకుమారి 9704185428ను సంప్రదించాలని ఆయన కోరారు.




# ప్లాస్టిక్‌పై కొరడా ఝులిపించిన కమిషనర్

**- ప్లాస్టిక్ అమ్మితే క్రిమినల్‌కేసులు**

*పాల్వంచ, నవంబర్ 18 - ప్రభాతవార్త:* పాల్వంచ పట్టణంలో ప్లాస్టిక్ అమ్మకాలను పూర్తిగా నిషేదించాలనిఇప్పటికే మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ ఆదేశాలు జారీ చేశారు. అయినా కొంత మంది వ్యాపారస్తులు నిషేదిత ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నట్లు





తెలియడంతో కొరడా ఝులిపించారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ సిబ్బంది ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించారు. రాజీవ్‌గాంధీ మార్కెట్‌లోని రాందేవ్ ఎంటర్‌ప్రైజెస్ లో వెయ్యి కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు దొరికాయి. మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్‌సదరు షాపు వారికి రూ.25 వేలు జరిమానా విధించారు. అనంతరం ప్లాస్టిక్‌ని సీజ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా నిషేదిత ప్లాస్టిక్ అమ్మినచో వారిపై క్రిమినల్ కేసులునమోదు చేస్తామన్నారు.

## ముస్లీం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోండి

*కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



జేఈఈ మెయిన్స్, నీట్ ఎంట్రన్స్ పరీక్షలకు హాజరవుతున్న ముస్లీం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ కోటాలో 10 శాతం రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ వార్షికాదాయం 8 లక్షలల్లోపు కలిగి 5 ఎకరాల లోపు వ్యవసాయ పొలం, వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంలో నివాస స్థలం, పురపాలకాలల్లో 100 చదరపు గజాల్లోపు విస్తీర్ణంలో నివాస గృహం, గ్రామాల్లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో నివాస గృహంకలిగి ఉన్నట్లు స్వీయ ధృవీకరణతో మీ సేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. వారం రోజుల్లో ఆయా తహసీల్దార్లు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీ చేస్తారన్నారు. ఈ సర్టిఫికెట్లు పొందేందుకు షేక్, మహ్మద్, సయ్యద్, పఠాన్‌లతో పాటు అన్ని వర్గాలకు చెందిన ముస్లీంలు అర్హులని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 8520869785 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నేడు అవగాహన సదస్సు

*కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:* జిల్లా పరిశ్రమల కేంద్రం కొత్తగూడెం ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పాటించాల్సిన విధానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున వచ్చే రాయితీలపై అవగాహన, ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. డీఆర్‌డీవో కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం ఉదయం 10.30 గంటలకు ఈ సదస్సు ఉంటుందని, జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, నిరుద్యోగ యువకులు, విద్యార్థులు అందరూ పాల్గొనాలని కోరారు.

## పోడు భూముల్లో గిరిజనుల నిరసన

*చంద్రుగొండ, నవంబర్ 18 - ప్రభాతవార్త:* మండలంలోని సీతాయిగూడెంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న భూములను అధికారులు సర్వే చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సీతాయిగూడెం గ్రామానికి చెందిన 60 కుటుంబాల గిరిజనులు 150 ఎకరాల పోడు భూమిని 2003 నుంచి సాగు చేసుకుంటున్నారు. 2020లో అటవీఅధికారులు సుమారు వంద ఎకరాలు ప్లాంటేషన్ వేశారు. మిగిలిన భూమిలో కంది, పెసర పంటలు సాగు చేస్తే అటవీ అధికారులు దున్నేసి పంటలు ధ్వంసం చేశారని గిరిజనులు ఆరోపించారు. సీతాయిగూడెం గ్రామంలో తాము సాగు చేసుకున్న భూములను సర్వే చేసి తమకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. సీతాయిగూడెం గ్రామానికి చెందిన గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న పోడు భూములను సర్వే చేసిన అధికారులు ఆము సాగు చేసుకుంటున్న పోడు భూములను ఎందుకు సర్వే చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు నర్సింహం, నాగేశ్వరరావు, పాపయ్య, ఈవ్వరమ్మ, కీసరి బుల్లెమ్మ, వెంకటేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ములకలపల్లి పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

*ములకలపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :* ములకలపల్లి పోలీసుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయగా ఈ శిబిరాన్ని పాల్వంచ సీఐ నాగరాజు లాంఛనంగా ప్రారంభించారు. వలస ఆదివాసీ గ్రామాలైన రాజన్నగూడ గుంపు, సాకివాగు ఏనుగప్పనగర్ గ్రామాల్లో గిరిజనులకు ముందుగా దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 225 మందికి వైద్యపరీక్షలు చేయించారు. ఈ శిబిరంలో వైద్యురాలు ఉదయలక్ష్మి, సర్పంచ్ గణపతి, ఎంపీటీసీ సభ్యులు విజయ, ఎస్సై సురేష్‌లు పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీ రైతులకు పూర్తి రాయితీతో నూతన రకాలు అందించిన కలెక్టర్

*కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు రైతులకు పూర్తి రాయితీతో నూతన రకాలను కలెక్టర్ అనరుదీప్ చేతుల మీదుగా అందించారు. భారతీయ ఉద్యాన పరిశోధన స్థానం, బెంగుళూరు వారి పరస్పర సహకారంతో వీటిని అందించారు. జిల్లా ఉద్యాన పంటల సాగుకు అనువైందని, ఇప్పటికే సాగులో 1,51,296 ఎకరాలలో ఆయిల్‌పామ్, పండ్ల తోటలు, మిరప, కూరగాయలు, మల్బరీ, పూలు సాగులో ఉన్నాయని, ఉద్యాన రైతుల అభివృద్ధికి బెంగుళూరు పరస్పర సహకారంతో నూతన రకాలైన టమాట, ఆర్కరక్షక్‌రకం, బీరకాయ - ఆర్కప్రసన్ రకం, దోస ఆర్కవీర రకం, కర్బూజ ఆర్క సిరి నూతన రకాల విత్తనాలను కలెక్టర్ అందించారు. మొత్తం 10 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, ఉద్యాన అధికారులు కిరణ్‌కుమార్, ఆర్.శాంతిప్రియ, సందీప్, అభ్యుదయ రైతులు తేజావత్ మంగీలాల్, భూక్యా నరేందర్, భూక్యా భీముడు, మాలోత్ కిషన్‌లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*ములకలపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :* ములకలపల్లి మండలంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## పోడు రైతుల పేర్లు ఆన్‌లైన్‌లో మిస్సింగ్ : సర్వే చేయాలని ధర్నా

*ములకలపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:*



పోడు భూముల పట్టాల కోసం గత ఏడాది ప్రభుత్వం పెట్టిన గ్రామసభల్లో దరఖాస్తు చేసిన రైతుల పేర్లు ఆన్‌లైన్ చేయకుంటా అధికారులు నిర్లక్ష్యంతో రేసులగుంటలో 15 మందికి సర్వే చేయకుండా ఉన్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ తహశీల్దార్ వీరభద్రానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం బాధిత రైతులతో కలిసి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన తహశీల్దార్ బాధిత రైతుల సర్వేకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎస్.కె.జబ్బార్, కుంజా వీరభద్రం, కొర్సా భద్రం, సత్యం, సీత తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన, వికాస కేంద్రాలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 18 - ప్రభాతవార్త:* గ్రంథాలయాలు విజ్ఞాన, వికాస కేంద్రాలని జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ యూ.శ్రీనివాసరావు అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం 5వ రోజు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. గ్రంథాలయాలపై ఆధారపడి చాలా మంది చదువుతున్నారని, అన్ని వర్గాల ప్రజలకు ఇవి ఓ దేవాలయాలని చెప్పారు. మారుతున్న కాలాన్ని బట్టి నేడు స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా పుస్తక పఠనానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఏ విధంగా పుస్తకాలు చదివినప్పటికీ విజ్ఞానం సంపాదించడమే ముఖ్యమన్నారు. అదేవిధంగా ఆత్మీయ అతిథి మండల విద్యాధికారి జుంకీలాల్ మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగాల మూలంగా నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామన్నారు. నాటి స్వాతంత్ర్య ఫలాలను ముందు తరాలకు అందించేందుకు ప్రతీ విద్యార్థి చదువుల పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు వరలక్ష్మీదేవి, మణిమృదుల, మధుబాబు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద భారీ ప్రదర్శన, ధర్నా



కొత్తగూడెం టౌన్, నవంబర్ 18 - ప్రభాతవార్త:

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద జాతీయ బొగ్గు పరిశ్రమల బీఎంఎస్ ఇంచార్జి, జేబీసీసీఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మరెడ్డి నేతృత్వంలో జరిగిన బీఎంఎస్ ధర్నాలో దేశంలోని అన్ని బొగ్గు పరిశ్రమల నుంచి సుమారు ఆరు వేలమంది కార్యకర్తలు, దేశంలోని బొగ్గు పరిశ్రమల నుంచిసుమారు ఆరు వేల మంది కార్యకర్తలు, దేశంలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేల మంది కార్యకర్తలు పాల్గొని భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ధర్నాలో మాధవ్ నాయక్, టీఎస్ పవర్‌కుమార్, ప్రభాకర్‌రావు, సంగెం చందర్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, కే.మోహన్, నాగేశ్వరరావు, వీఎన్ మూర్తి, మోహన్‌రావు, ప్రవీణ్‌కుమార్, యాదగిరి, కృష్ణ, శివప్రసాద్, శేఖర్, రాకేష్, అజయ్, నవీన్, నందుబాబు, రఘు, సింగరరేణి ఏరియా నుంచి 200 మంది బీఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితబంధులో హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఎడవల్లి

కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గం టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... దళితబంధు రాష్ట్రంలో పేద దళితులకు ఇస్తున్న దళితబంధు పథకంలో లబ్దిదారుల అర్హత మేరకు పథకానికి ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సిఫార్సు అవసరం లేదని స్పష్టం చేసిన హైకోర్టు తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా అర్హులైన ప్రతీ ఒక్క దళితులకు పది లక్షల రూపాయలు అందే విధంగా కలెక్టర్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటే ప్రతీ ఒక్క దళితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు చాలా హర్షణీయంగా ఉందన్నారు.

## రేగళ్ల పంచాయతీలో మహిళా గ్రామసభ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 18 - ప్రభాతవార్త:



మండలంలోని రేగళ్ల పంచాయతీకి సంబంధించి మహిళా గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో రామారావు పాల్గొని మహిళా హక్కుల గురించి వివరించారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి గ్రామసభలో తీర్మానం చేశారు. రెండు నెలలకు ఒకసారి గ్రామసభ ఉంటుందని, అందరూ పాల్గొనాలన్నారు. డాక్టర్ తేజశ్రీ, సూపర్‌వైజర్ అనురాధ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి విజయ్‌లు పాల్గొన్నారు. మండలంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన పోడుభూముల సర్వే పర్యవేక్షణకై లక్ష్మీదేవిపల్లి, ప్రశాంత్‌నగర్ పంచాయతీలు పర్యటించారు. ఆ గ్రామసభల్లో ఎంపీడీవో రామారావు, సర్పంచ్‌లు తాటి పద్మ, కోరం చంద్రశేఖర్, ఉప సర్పంచ్‌లు నాగమణి, నరేష్, పంచాయతీ ప్రత్యేక అధికారులు రాకేష్, రాంతిరుపతి, పంచాయతీ కార్యదర్శులు సాంబయ్య, శ్రీనివాసరెడ్డి, తాటి తిరుమలేష్, తాటి రాంప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 20న పాల్వంచ మున్నూరుకాపు వన భోజనాలు

పాల్వంచ, నవంబర్ 18 - ప్రభాతవార్త:




పాల్వంచ పట్టణ, మండల మున్నూరుకాపు అనుబంధ కులాల కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని 20వ తేదీ ఆదివారం నాడు స్థానిక ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఆడమ్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మండల, పట్టణ మున్నూరుకాపు, అనుబంధ కులాల కార్తీక మాస వనభోజనాలను స్థానిక కిన్నెరసాని రోడ్‌లో ఉన్న ఆడమ్స్ కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేశామని, సుమారు 5 వేల మంది పైగా హాజరవుతారని అన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారమని, పవన్‌కల్యాణ్, చిరంజీవి డూప్ కళాకారులతో ప్రదర్శనలు, మహిళలు, పిల్లలకు ఆటల పోటీలు, అతిథులకు సన్మానాలు ఉంటాయన్నారు. ఉదయం 9 గంటల నుంచిసాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో ఇర్యాల కమలాకర్, ఆకుల ఆనంద్, మద్దుల వీరమోహన్‌రావు, బేతంశెట్టి విజయ్, సమ్మెట అప్పారావు, గోవాడ రవి, మేడిశెట్టి సాంబశివరావు, తోట ప్రవీణ్ పటేల్, బాలినేని వీరయ్యలు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ఘనంగా మ్యాథ్స్ క్లబ్ ప్రారంభం

పాల్వంచ, నవంబర్ 18 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మ్యాథ్స్ క్లబ్‌ని ఘనంగా ప్రారంభించారు. బొల్లోరిగూడెం హైస్కూల్‌లో హెచ్ఎం రాజమౌళి, అభ్యుదయ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ హరి అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గణితం ఆవశ్యకతను, మెళకువలను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, నరేష్, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీఈటీ ఇంచార్జి శిరీష, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వారిని చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, కో ఆర్డినేటర్ కృష్ణారావులు అభినందించారు.

# దేశంలోనే సహకార రంగం ఎంతో కీలకమైంది: కొత్వాల



పాల్వంచ, నవంబర్ 18 - ప్రభాతవార్త:

భారతదేశంలోనే సహకార రంగానికి ఎంతో ప్రాధా న్యత ఉందని, ఎంతో కీలకమై ందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. 69వ సహ కార వారోత్స వాల సందర్భ ంగా శుక్రవా రం పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం రైతు వేదికలో రైతులకు సహకార వారోత్సవాల సభ నిర్వహించారు. ఈ సభలో కొత్వాలతో పాటు జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. సహకార వ్యవస్థ అవసరాన్ని గుర్తించిన కేంద్రం సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీవో వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, మేనేజర్ వసుమతి, వైస్ ఎంపీపీ మార్గం గువరయ్య, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చంద్రుగొండ, నవంబర్ 18 - ప్రభాతవార్త:



మండలంలోని మద్దుకూరు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ నరసింహారావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మద్దుకూరు, దామరచర్ల, సీతాయిగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సాయిభవ్య సీడ్స్ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన

చంద్రుగొండ, నవంబర్ 18 - ప్రభాతవార్త:



సాయిభవ్య సీడ్స్ ఆధ్వర్యంలో తిప్పనపల్లి గ్రామంలో పసుపులేటి రాధాకృష్ణ అనే రైతు చేనులో పత్తి సూపర్ టార్గెట్ రకంపై పత్తి ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. దీనికిగాను 16 గ్రామాల నుంచి రైతులు సుమారు 320 మంది రైతులు వచ్చారు. కంపెనీ ప్రతినిధి డీఆర్ఎం గడ్డం దామోదర్, డీలర్ కుమార్‌లు పాల్గొని వివరించారు. రైతులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో పోడు భూముల గ్రామసభ

చుంచుపల్లి, నవంబర్ 18 - ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోడు భూముల సర్వే పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 21, 22 తేదీల్లో జరగబోయే గ్రామసభల్లో ఏ విధంగా గ్రామసభలు నిర్వహించి పోడు భూముల ధరఖాస్తు దారుల క్లెయిములపై నిర్వహించిన సర్వేపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ గ్రామసభలను నర్విహించాల్సిన తీరుపై ఎంపీడీవో సకినాల రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఎఫ్ఆర్‌వో ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి హనుమంతు, ఉపేందర్, మాలోత్ కళావతి, బానోత్ రాందాస్, కాశీ విశ్వనాధ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుంచుపల్లి, నవంబర్ 18 - ప్రభాతవార్త:

మండలంలోని చుంచుపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ సాయిరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, సారయ్య కాలనీ, రాంనగర్, విద్యానగర్, శేషగిరినగర్, ఇండస్ట్రియల్ ఏరియా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# హామీ ఇచ్చేంత వరకూ విరమించేదే లేదు

**వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న దినసరి వర్కర్లు**

**పివో, కలెక్టర్లతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే తాటి**

**స్పందించిన ఏటిడివో**





*దమ్మపేట రూరల్ ,నవంబర్ 18 (ప్రభాతవార్త) :* తాము చేస్తున్న నిరసనకు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు వాటర్ ట్యాంకు పై నుండి ససేమిరా క్రిందికి దిగేది లేదని దినసరి వర్కర్లు భీష్మించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలవరకు వాటర్ ట్యాంక్ పైనే ఉన్నారు. తమకు రావాల్సిన జీతాలు రావాలని, రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లను వర్కర్లు వాటర్ ట్యాంక్ పై నుండే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బైటా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికి 22 రోజులనుండి తమ సమస్యలను తీర్చాలని నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులెవరూ స్పందించడం లేదని అన్నారు. కరోనా సమయం నాటి నుండి వెట్టి చాకిరి చేస్తున్నప్పటికీ ఇంతవరకు జీతాలు సక్రమంగా అందించడం లేదన్నారు. దాదాపుగా 12 నెలల జీతాలు రావాల్సి ఉందని , జీతాలు ప్రతీ నెలా సక్రమంగా ఇవ్వకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. అందుకే కడుపుమంట ఆగలేక వాటర్ ట్యాంకు ఎక్కి నిరసనకు పాల్పడ్డామన్నారు. న్యాయమైన తమ డిమాండ్లు తీర్చేంతవరకు నిరసన కార్యక్రమం ఆపేదే లేదన్నారు. పిఆర్‌సి 30 శాతం ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించి ఇప్పుడు మమ్మల్ని గాలికి వదిలేసారని అన్నారు. గిరిజన బిడ్డలకు రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ప్రచారాం చేసుకోవడమే తప్ప వాస్తవంగా అవి కార్యరూపం దాల్చడం లేదన్నారు.

**ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు పెండింగ్ జీతాలు రావాల్సి ఉంది.**

అశ్వారావుపేట, దమ్మపేట మండలాలలో పనిచేస్తున్న వర్కర్లు దాదాపుగా 65 మంది ఉన్నారు. ఒక్కొక్కరికి దాదాపుగా 3 లక్షల పైగా జీతాలు రావాల్సి ఉందని దినసరి వర్కర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో చేసిన డ్యూటీలను 8 నెలలుగా పరిగనించ వలసింది, 6 నెలలుగానే పరిగణిస్తున్నారు. ఎన్ని సార్లో మొరపెట్టుకుంటే గానీ గత రెండు నెలల క్రిందట మూడు నెలల జీతాలు ఇచ్చారు. మిగిలిన జీతాల మాటేమిటి అని దినసరి వర్కర్లు ప్రశ్నిస్తున్నారు.

**పివో, కలెక్టర్లతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే తాటి**



దినసరి వర్కర్ల సమస్యలపై మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించిన సంగతి గుర్తుంచుకొని , రహదారిపై వెళుతున్న తాటి వెంకటేశ్వర్లు వెంటనే స్పందించారు. వాటర్ ట్యాంక్‌పై నిరసన చేస్తున్న వర్కర్లను చూసి దాదాపుగా గంట సమయం వెచ్చించారు. ముందుగా గిరిజనులతో మాట్లాడి, నిరసన విరమించాలని, వాటర్ ట్యాంక్ లు ఎక్కి ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని కోరారు. చివరికి జిల్లా కలక్టర్, ఐటిడిఏ పివో లతో ఫోన్ ద్వారా మాట్లాడారు. సమస్య తీవ్రతను వారికి వాట్సాప్ ద్వారా తెలియజేశారు. స్పందించిన పివో సమాదానంగా ఘటనా స్థలం వద్దకు ఏటిడివో చంద్రమోహన్ ను పంపిస్తామని చెప్పడంతో వర్కర్లు శాంతియుతంగా చర్చించారు.

**స్పందించిన ఏటిడివో :**

దినసరి వర్కర్ల సమస్యను పరిష్కరించాలని వాటర్‌ట్యాంకులపైకి ఎక్కి నిరసన చేస్తున్న సంగతి పై అధికారుల ద్వారా సమాచారం అందుకున్న ఏటిడివో చంద్రమోహన్ స్పందించారు. వర్కర్లతో మాట్లాడి ఉన్నతాదికారులకు సమస్యను తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న కమీషనర్ తదితర ఉన్నతాదికారుల దృష్టికి సమస్యను వివరిస్తామ నడంతో విరమించారు. స్థానిక తహశీల్దార్ స్వామి, జడ్పిటిసి పైడి వెంకటేశ్వర్‌రావు, యస్ఐ శ్రావణ్ కుమార్ ఉన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

*కార్పొరేషన్ (ప్రభాతవార్త :*



స్వాతంత్ర సమరయోధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మదుపల్లి లక్ష్మయ్య(80) ఇటీవల మరణించడంతో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్ వద్దె బోయిన నర్సింహారావులు మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం మృతుని నివాసానికి వెళ్ళి లక్ష్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మదుపల్లి లక్ష్మయ్య అకాల మరణం చింతకాని మండల కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి ఆహర్నిశలు కష్టపడేవారని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు వి రామేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్,బండి శీను, మదుపల్లి నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

# 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్**

**-ప్రభుత్వ వైద్యశాలలో ఎన్‌సిడి సెంటర్ ప్రారంభం**

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ శుక్రవారం సందర్శించారు. వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఎన్‌సిడి సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్యశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల ఈ వైద్యశాలకు నూతనంగా ఐదుగురు వైద్యులను నియమించడంతో ఈ వైద్యశాలను ప్రత్యేకించి సందర్శించి డాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యాశాలకు నూతనంగా ఐదుగురు వైద్యులను అప్పటికే ఉన్న ఇద్దరు వైద్యులతో కలిపి ఏడు మంది వైద్యులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాల సూపరెంటెండ్ డాక్టర్ నవీన్ ద్వారా వైద్యశాలకు సంబంధించి పలు మౌలిక వసతులు అయినటువంటి వాటిని కాగిత రూపంలో తీసుకున్నారు. రోగులకు సరిపడా బెడ్లు లేవని వైద్యశాలను ఆధునికరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆపరేషన్ థియేటర్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి అనిన రకాల ఆపరేషన్లు చేసేలా చూడాలని డిసిహెచ్‌ఎస్‌ను కోరారు. ఒపి గది త్రి ఫేస్ కరెంటు ఆపరేషన్ థియేటర్లో ఎయిర్ కండిషన్ వంటి పలు సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలాగే మిగిలిన వసతులకు సంబంధించి నిధులను సమకూర్చి త్వరితగతిన పనులను పూర్తి చేయించాలని డిసిహెచ్‌ఎస్ రవికుమార్‌ను ఆదేశించారు. అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉన్నందున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్యశాలలో రోగులకు మంచి భోజనం అందించాలని డాక్టర్లకు సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక గ్రామపంచాయతీ వైద్యులకు టాయిలెట్ల ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైద్యశాలలో ప్రసూతి సేవలు అందించేందుకు గైనకాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకోవాలని డిసిహెచ్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరిపూర్ స్వప్న, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్ఎల్ టోర్నమెంట్లు త్వరగా అయ్యేవిధంగా చూడాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం (ప్రభాతవార్త:*



ఈనెల 28 నుండి సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లు అన్ని కేటగిరీలకు సంబంధించి క్రీడలు సాధ్యమైనంత తొందరగా ఫైనల్ మ్యాచ్లు 29 వరకు అయ్యే విధంగా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏలోని కాన్ఫరెన్స్ హాలులో క్రీడలకు సంబంధించి ఏర్పాట్లు ఏ విధంగా జరగాలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాల్వంచ కిన్నెరసానిలో జరుగు సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లకు సంబంధించి అన్ని క్రీడా స్థలాలు 27వ తేదీ నాటికి పూర్తి అయ్యి క్రీడలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అనుకూలంగా సిద్ధం చేయాలని ఈనెల 28 నుండి పూర్తి స్థాయిలో వివిధ క్రీడలకు సంబంధించిన అండర్ 14, 17, 19 విద్యార్థులకు వారి వారి క్రీడలకు సంబంధించి ఆటలు సమయాను కూలంగా ఆడిపించి ఎక్కువ శాతం చిన్న స్థాయి క్రీడలు 29వ తారీఖు నాటికి తప్పనిసరిగా ఫైనల్ మ్యాచ్ అయ్యే విధంగా చూసి కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, హాకీ చివరి రోజు సమయ భావాన్ని బట్టి ప్రారంభించుకోవాలని అలాగే ఆర్చరీ అథ్లెటిక్స్ ఒక రోజున్నరలో పూర్తి కావాలని ఆటల ప్రారంభానికి ముందు ఏ క్రీడల్లో అయితే విద్యార్థులు పాల్గొంటున్నారో వారి యొక్క క్రీడా స్థలంలో విద్యార్థులు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత కోచులు, పీడీలు, పీఈటీలు చూసుకోవాలని అలాగే క్రీడలు జరుగు ప్రదేశాలలో తప్పనిసరిగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత సొసైటీకి సంబంధించిన సభ్యులు చూసుకోవాలని ముఖ్యంగా మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యం, పాలు, అరటి పండ్లు, బూస్ట్ ప్రత్యేకించి ఏర్పాటు చేయాలని అన్నారు. క్రీడలు జరుగు ప్రదేశాలలో వివిపిలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, చుట్టుపక్కల పాఠశాలల విద్యార్థులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి క్రీడలు తిలకించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అందుకు సంబంధిత సొసైటీ సభ్యులు చూసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థినిలను మాత్రం కిన్నెరసానిలో వసతి ఏర్పాటు చేయాలని, వారికి ప్రత్యేక వసతులు కల్పించి మహిళ ఉపాధ్యాయులను ఉంచాలని, అలాగే బాలురకు పాల్వంచలో ప్రత్యేక వసతి సౌకర్యాలుతో పాటు వారికి సరిపడా టాయిలెట్స్, బాత్రూంలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచి శానిటేషన్ పరంగా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, క్రీడల అధికారి వీరునాయక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవిబాబు, ఏటీడీవోలు భద్రాచలం, ఇల్లందు, ఖమ్మం నరసింహారావు, రూపా, దేవి, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# కేవీ బంజరలో క్షేత్ర దినోత్సవం

రఘునాథపాలెం, నవంబర్ 18, (ప్రభాతవార్త) : రఘునాథపాలెం మండలంలోని కేవీ బంజర గ్రామంలో గుండా మనోహర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రయోగాత్మకంగా అధిక సాంద్రతతో సాగుచేసిన పత్తి క్షేత్రం నందు క్షేత్రం దినోత్సవం నిర్వహించారు. ఈ క్షేత్ర దినోత్సవంలో గ్రామ సర్పంచ్ మనోహర్ రెడ్డి కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేతనత డా॥ జి హేమంత్‌కుమార్, వ్యవసాయ సంచాలకులు ఖమ్మం డివిజన్ శ్రీనివాసరావు, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ దొంతు సత్యం, మండల వ్యవసాయ అధికారి భాస్కర్‌రావు, హెచ్‌డిపీఎస్ కాటన్ సాగు చేసిన రైతులు గుత్త వెంకటేశ్వరరావు, ఎస్వీ బంజారా, మంగ్యాతండా సర్పంచులు నూజీవీడు సీడ్స్ రీజనల్ మేనేజర్ రమణరెడ్డి, కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేతనత డా॥ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ.... కాలానికి అనుగుణంగా



అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని వ్యవసాయ రంగంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టాలని, పత్తిలో పూర్తిస్థాయిలో వ్యవసాయ యాంత్రీకరణ దిశగా అధిక సాంద్రతతో పత్తి సాగు ఒక ముందడుగని తెలిపారు. దీని ద్వారా తక్కువ పంటకాలంతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఈ పద్ధతిలో సాధారణం కన్నా రెండు రెట్లు ఎక్కువగా మొక్కల సాంద్రత ఉంటుందని, మొక్కలు ఎక్కువగా ఎదగకుండా గ్రోత్ రెగ్యులేటర్స్ 50రోజులకు, 75రోజులకి పిచికారి చేసుకోవాలని తెలిపారు. తద్వారా తక్కువ కాలంలో పంటను హార్వేస్ట్ చేసి రెండో పంటను సకాలంలో సాగు చేసుకోవచ్చని సూచించారు. గుండా మనోహర్‌రెడ్డి, గుత్తా వెంకటేశ్వరరావు ఈ అధిక సాంద్రత పత్తి సాగు చాలా బాగున్నదని ఈ సరికొత్త పద్ధతిలో తమ సాగు చేసిన పత్తి మంచి దిగుబడి వచ్చిందని సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు కూడా వ్యవసాయ శాఖ వారు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడి సాధించాలని సూచించారు. హెచ్‌డిపీఎస్ కాటన్ సాగుచేసిన మిగతా రైతులుకూడా ఈ సాగు విధానం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండా మనోహర్‌రెడ్డిని రైతులు వ్యవసాయాధికారులు సన్మానించారు.

# గిరిజన విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

భద్రాచలంటౌన్ (ప్రభాతవార్త): భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా ఐఐటీలో సీటు సంపాదించిన గిరిజన విద్యార్థి దుమ్ముగూడెం మండలం, ఆర్లగూడెం పంచాయతీ, చిన్నఆర్లగూడెం గ్రామం పెనుబల్లి వంశీకృష్ణకు అస్సాం రాష్ట్రం గౌహతిలో ఐఐటీ సీట్ వచ్చి, ఆర్థిక స్థితిగతులు సరిగ్గా లేక చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు గడుపుతున్నారని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా ఎమ్మెల్యేకు తెలియజేయగా రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి




సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, డాక్టర్ చందా సంతోష్, మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, ఎస్టీ సెల్ డిపార్ట్మెంటల్ వైస్ చైర్మన్ సోడి చలపతి, కనుబుద్ది దేవాత తదితరులు పాల్గొన్నారు.

# యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**-భవిష్యత్తులో యువత బంగారు బాటలు వేసుకోవాలి**

**-మండల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్**

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) : యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు దేహదారుఢ్యాన్ని స్నేహభావాన్ని పెంపొందించుతాయని భద్రావలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ వినీత్ .జీ ఆదేశాలతో దుమ్ముగూడెం మండల స్థాయి వాలీబాల్ పోటీలను



ములకపాడు గ్రామంలోని శుక్రవారం ఏఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. యువత చెడు మార్గాలలోకి వెళ్ళకుండా క్రీడలు, విద్యలో రాణించి తమ భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకుని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు. యువత చెడు అలవాట్లకు, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆయన అన్నారు. దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ మాట్లాడుతూ .. మండల స్థాయిలో నిర్వహించే వాలీబాల్ పోటీలకు 50 వాలీబాల్ టీమ్స్ పాల్గొనున్నాయని, ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఆటగాళ్ళకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు సీ.ఐ తెలిపారు. శుక్ర, శని ఆదివారాలు మూడు రోజుల పాటు ఈ వాల్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సీ.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎస్సై కేశవరావు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. తొలుత ఏఎస్పీ రోహిత్‌రాజ్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

# 25న దివ్యాంగులకు ఉపకరణాల ప్రత్యేక శిబిరం

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త): తెలంగాణ సమగ్ర శిక్ష అలిమికో ఆధ్వర్యంలో ఈనెల 25న భద్రాద్రి కొత్తగూడెం రైటర్ బస్తీ భవితా కేంద్రంలో ప్రత్యేక శిబిరం నిర్వహించి దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ సమ్మయ్య తెలిపారు. బూర్గంపహాడ్ మండలంలో 0–18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు పాల్గొనాలని తెలిపారు. ఇందుకుగాను పిల్లలు సదరం సర్టిఫికెట్, ఆధార్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, లేదా రేషన్ కార్డు, రెండు పాస్పోర్ట్ ఫోటోలు తీసుకుని రావాలని కోరారు. సదరం సర్టిఫికెట్ లేని పిల్లలు ప్రభుత్వ వైద్యుడు దగ్గర సర్టిఫికెట్ పొందవచ్చునని తెలిపారు. ఉచిత ఉపకరణాల శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం బూర్గంపహాడ్ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ టి.ప్రజ్ఞాను 8008703326, కే.జేబీ 8247589863 సంప్రదించగలరు.

# మా భూములు సర్వే చేపించండి సారు

**-కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన అంజనాపురం పోడు రైతులు**

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త): గత 60 సంవత్సరాల నుండి తాము సాగు చేసుకుంటున్న భూములను సర్వే చేయించండి సారు అంటూ అంజనాపురం గ్రామానికి చెందిన పోడు రైతులు శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక వైద్యశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు వినతిపత్రం అంజేశారు. తాము ఎన్నో ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న భూమిని సర్వే చేయకుండా అధికారులు ఆపి వేశారని, సోంపల్లి బీట్ పరిధిలోని పోడు రైతులు ఫారెస్ట్ అధికారులకు ప్లాంటేషన్‌కు సంబంధించి గొడవలు జరగడంతో తాము సాగు చేసుకుంటున్న భూములను సర్వే చేయకుండా ఆపారని తమ భూములను సర్వే చేయించి పట్టాలు అందించాలని కోరారు.

# అడవిని నరికిన వ్యక్తులపై కేసు నమోదు

**-అక్రమంగా అడవులను నరికితే కఠిన చర్యలు**

**-ఎఫ్ఆర్ఓ తేజస్వి**

పినపాక (ప్రభాతవార్త):



అక్రమంగా పోడు నరికిన ఇద్దరు వ్యక్తులపై ఏడూళ్ళ బయ్యారం అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేశారు. ఏడూళ్ళ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిని తేజస్వి శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం మండలం పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన తాటి నరసింహారావు, చరప రామారావులు అక్రమంగా అడవిని నరికినందుకుగాను వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ.. ఎవరైనా అడవిని నరికినట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు అక్రమంగా అడవులను నరికేవారి సమాచారాన్ని అటవీ శాఖ అధికారులకు అందజేయాలని కోరారు.

# దళిత బంధు అర్హులందరికీ ఇవ్వాలి

**-రాజకీయ జోక్యం నివారించాలి**

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త): దళిత బంధు పథకం అమలులో హైకోర్టు డైరెక్షన్ పాటించాలని సీపీఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బంధు ఆర్థిక సహాయాన్ని అర్హతను బట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కేవలం ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలకే పరిమితం చేయకుండా అర్హులైన దళితులందరికి అమలు చేయాలని కోరారు. కేవలం రాజకీయ జోక్యంతో సెలెక్ట్ జరిగితే నిజమైన యువత నిరుత్సాహానికి గురవుతారు అని అన్నారు. రాజకీయ జోక్యం నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దళిత బంధు ఎంపిక కేవలం ఎమ్మెల్యేలకే సెలక్షన్ అవకాశం సరికాదనే సూచనలను గౌరవించాలని కోరారు. ప్రభుత్వం నియోజకవర్గానికి ఐదు వందల యూనిట్లు ఇస్తున్నట్లు ప్రకటించారు. వీటినికూడా ఆ రెండు పార్టీల వారినే ఎంపిక చేసుకుంటే మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. విధి విధానాలు చాలా గందరగోళంగా ఉన్నాయని ఆరోపించారు. వీటిని సరిచేయాలని కోరారు. లబ్ధిదారుల సెలక్షన్ దళిత గ్రామాల్లో గ్రామ సభలో ఎంపిక చేయాలని కోరారు.

# సిఐటీయు నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**-అధ్యక్ష కార్యదర్శులుగా కె.బ్రహ్మాచారి, ఏజే రమేష్ కోశాధికారిగా జి.పద్మ**

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త): సిఐటీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభ నవంబర్ 16, 17 తేదీల్లో భద్రాచలంలో జరిగాయి. నవంబర్ 17వ తేదీ మహాసభ ముగింపు సందర్భంగా సిఐటీయు జిల్లా నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు సిఐటీయు రాష్ట్ర కార్యదర్శి బి.మధు పత్రికలకు తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కే.బ్రహ్మాచారి, ఏజే రమేష్, కోశాధికారిగా జి.పద్మ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎంవి.అప్పారావు, ఈసం వెంకటమ్మ, పిట్టల అర్జున్, కే.సత్య, భద్రాచలం నుండి కో.అప్పన్ తర్వాత భర్తీ చేయడం జరుగుతుంది. సహాయ కార్యదర్శులుగా బొల్లివెంకటరాజు, డి.వీరన్న, సూరం ఐలయ్య, గద్దల శ్రీను, ధనలక్ష్మి ఎన్నికయ్యారు. వీటితోపాటు 29 మంది జిల్లా కమిటీ సభ్యులతో కలిపి మొత్తం 42 మందితో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుందని బి.మధు తెలిపారు.




# ఓవర్‌మెన్ సస్పెండ్‌ను రద్దు చేయాలి

**- ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో పనిచేస్తున్న ఓవర్‌మెన్‌ను అకారణంగా సస్పెండ్ చేయడాన్ని వెంటనే రద్దుచేయాలని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పీకేఓసీలో పనిచేస్తున్న ఓవర్‌మెన్ ఆఫ్లోడింగ్ కాంట్రాక్టు కార్మికులను వీటీసీలు లేకుండా విధులకు అనుమ తించారనే కారణంతో సస్పెండ్ చేయడం సరైన పద్దతికాదన్నారు. ఓబీ ప్రైవేటు కాంట్రాక్టర్ల వద్ద ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేసేవారిని వీటీసీ లేకుండానే కంపెనీలో పనిచేస్తున్నారని ఈ



విషయం మేనేజ్‌మెంటుకు కూడా తెలుసునని దీనికి మేనేజ్‌మెంటే బాధ్యత వహించాలన్నారు. ఓవర్‌మెన్ సస్పెండ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇందుకు నిరసనగా ఈ నెల 19న నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మణుగూరు ఆర్టీసీడిపో మేఏజర్‌గా టి.స్వామి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:*



మణుగూరు ఆర్టీసీ డిపోమే నేజర్‌గా టి.స్వామి శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. మణుగూరు డిపో మేనేజర్‌గా పని చేస్తున్న బి.శ్రీనివాసరావు ఖమ్మం డిపోకు బదిలీపై వెళ్లిన క్రమంలో భద్రాచలం డిపోలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న టి.స్వామికి పదోన్నతికల్పిస్తూ మణుగూరు డిపోమేనేజర్‌గా బదిలీ చేశారు. దీంతో ఆయన మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. ఉద్యోగుల సంక్షేమానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తూ సంస్థ యొక్క ఆధాయం పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తొలుత నూతన డిపోమేనేజర్‌కు స్వాగతం పలుకుతూ బదిలీపై వెళుతున్న డిపోమేనేజర్ శ్రీనివాసరావుకు ఉద్యోగులు వీడ్కోలు పలికారు. ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జిఎం.రావు, డిపోక్లర్క్ సుధాకర్, కార్గోమార్కెంటింగ్ ఎగ్జిగ్యూటివ్ సైదులు, కార్యాలయ సిబ్బంది నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేధిక పోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:*



మణుగూరు జడ్పీకో ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు శుక్రవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేధిక సైన్స్ సంబరాలు-2022 పోస్టర్‌ను ప్రధానో పాధ్యా యులు పి.లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. యూటీఎఫ్ అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్, తేజావత్ వెంకన్న, ఎం.ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసరావు, పరమ య్య, యశోద, శ్రీదేవి, పద్మ, మధూకర్, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## మనఊరి మనచరిత్ర.. విద్యార్థులే రాయాలి

**- జిల్లా కోఆర్డినేటర్ అబ్రహం**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:*



మన ఊరి మనచరిత్ర విద్యార్థులే రాయాలని మన ఊరు మనచరిత్ర జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ చరిత్ర డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జె.అబ్రహం అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన ఊరు మనచరిత్ర రచనపట్ల విద్యార్థులకు, అద్యాపకులకు అవగాహన కల్పించారు. తెలంగాణవ్యాప్తంగా 12467గ్రామాల యొక్క చరిత్ర ఏకకాలంలో రచించే ప్రయత్నంలో భాగంగా విద్యార్థులను భాగస్వాములను చేస్తూ విద్యార్థులకు చరిత్ర పట్ల ఆసక్తి కల్గించడంతో పాటు ఖచ్చితమైన చరిత్రను నిర్మించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపే కృషి అన్నారు. విద్యార్థులచే రచించబడే చరిత్రను జిల్లాలవారీగా ముద్రించి ప్రజలకు అందు బాటులో ఉంచుతారన్నారు. మనచరిత్రను మనం రచించుకునే అవకా శాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీని వాస్, డాక్టర్ వీరన్న, అనిల్‌కుమార్, డాక్టర్ అనురాధ, మహ్మద్ ఖరీం, డాక్టర్ రమేష్‌బాబు, రామతిరుపతి, భాస్కరరావు, సాంబమూర్తి, అశోక్, నాగిరెడ్డి, శిరీష, సతీష్, స్రవంతి, సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోడుభూముల గ్రామసభ

*అశ్వాపురం,నవంబర్18,ప్రభాతవార్త.*



మొండికుంట పంచాయి తీలోని భీమునిగుండం కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ ఆదేశాలమేరకు శుక్రవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన పోడుభూముల గ్రామ సభ నిర్వహించారు.నిబంధనల ప్రకార ం పోడు సర్వే జరిపిన తీరును సంబంధిత అధికారులు గ్రామసభలో వివరించారు.అటవీహక్కుల పత్రాలకోసం 72మంది ఆదివాసీలు దరఖాస్తు చేసుకున్నారని,వారిలో నలుగురు సాగుచేస్తున్న భూమి అటవీశాఖ పరిధిలో వుందని,మిగతా 68మంది సాగు చేస్తున్న భూమి రెవెన్యూ పరిధిలోకి వస్తున్నందున దానిని సర్వే చేయడం కుదరదని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలు 50కుటుంబాలు గత కొన్ని యేండ్లుగా సాగు చేసుకుంటున్నారని,వారికి పోడు, రెవెన్యూ తెలియదని,ప్రభుత్వం ఉమ్మడి సర్వే నిర్వహించి పేదలకు పోడు హక్కుపత్రాలు అందజేయాలని గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గ్రామసభలో ఎంపీటీసీ కమటం నరేష్,వార్డుసభ్యులు కొల్లు ఉప్పల్‌రెడ్డి,తెల్లం లక్ష్మీశాంత,పాయం రాజేష్,స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయాధికారి సాయి శంతన్‌కుమార్,ఎఫ్‌బీఓ పుష్పలత, సెక్రటరీ సైదులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనుల సమస్యలు ప్రజాప్రతినిధులకు,అధికారులకు పట్టావా

**-దుప్పట్లు అందజేసిన కాంగ్రెస్ నాయకులు గోపి**

*మణుగూరు రూరల్,నవంబర్ 18 ప్రభాతవార్త:*

మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయితీ రేగులగండి,సర్వాయిగుంపు గిరిజన గ్రామాలను మణుగూరు మండల అధ్యక్షులు గురిజాల గోపి శుక్రవారం ఆదివాసిలతో మమేకమై..గ్రామాలలో కలియ తిరిగారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో తాగునీరు లేక ఆదివాసి బిడ్డలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,చిన్నారులు చదువుకోవడానికి పక్కా భవనం లేదని,సరిఅయిన రోడ్డు సౌకర్యం లేదని స్వాతంత్ర ం వచ్చి 75 ఏళ్ళు కావస్తున్న పేదలకు కూడు,గూడులతో పాటు ఉపాధి,విద్య,వైద్య సౌకర్యాలు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిం దన్నారు. ఆదివాసి గిరిజనుల ఓట్లు తప్ప వారి సమస్యలు ప్రభుత్వానికి అవసరం లేదా అని నాయకులు గోపి ప్రశ్నించారు. ఇప్పటికైనా కలెక్టర్, ఐటిడిఏ పివో తక్షణమే స్పందించి గిరిజన గ్రామాలలో మౌళిక వసరతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్. గిరిజనులు చలికి ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని దుప్పట్లను అందజేశారు. పాపారావు, సాంబ శివరావు, కిరణ్‌మోహన్, ఎండి.షరీఫ్, రమేష్,రాకేష్ పాల్గొన్నారు.



## బొగ్గురైళ్ల రాకపోకల వేళల్లో మార్పుచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ నుంచి సింగరేణి కార్మికులు వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లకు విధులకు హాజరయ్యే సమయాల్లో మల్లారం, కూనవరం రైల్వేగేటు వేయకుండా బొగ్గు రైళ్ల రాకపోకల వేళల్లో స్వల్పంగా మార్పులు చేయాలని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ.నాసర్‌పాషా కోరారు. ఆయన శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైల్వే అధికారులను సంప్రదించి బొగ్గులోడింగ్‌కు వచ్చిపోయే రైళ్ల రాకపోకల సమయాల్లో మార్పులు చేయాలన్నారు. మూడు షిఫ్టులలో ఎక్కువసార్లు డ్యూటీలకు వెళ్లే సమయాల్లో రెండుచోట్లా రైల్వేగేటు పడుతుందని, తిరిగి గేట్లు ఎత్తడానికి సుమారు 10 నుంచి 20 నిమిషాలు సమయం పడుతుందని, దీంతో డ్యూటీలకు ఆలస్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో ఎండీ.జైలుద్దీన్, జి.మల్లయ్య, బి.పుల్లయ్య, రామమ్, చారి, లక్ష్మీనారాయణ, నరేష్, నాగరాజు, సందీప్, శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యలో ఫ్రెషర్స్‌డే సంబరాలు

**- విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి**

**- ఉన్నతశిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు పేరు తేవాలి**

**- మణుగూరు సీఐ ముత్యం రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:*

మణుగూరు పట్టణంలోని స్నేహాఫంక్షన్‌హాలు నందు శుక్రవారం శ్రీవిద్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మణుగూరు సీఐ ముత్యం రమేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. లక్ష్యంతో చదువుకొని ఉన్నతశిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, చదువుకున్న కళాశాలకు పేరు తేవాలన్నారు. మన హక్కులతో పాటు విధులను కూడా పాటించాలని హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని సూచించారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బద్దం శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ నూకారపు రమేష్, పి.శంకర్, ప్రిన్సిపాల్ విజయేందర్, జి.మధుసూదన్‌రెడ్డి, పి.సతీష్‌రెడ్డి, వట్టం రాంబాబు, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి నిదర్శనం ఉర్సే షరీఫ్

**- 22,23 తేదీల్లో సత్యనారాయణపురంలో ఉర్సు ఉత్సవాలు- ఉర్సేషరీఫ్ ఏర్పాట్లు ముమ్మరం చేసిన ఉత్సవ కమిటీ**

ఇల్లెందు, ప్రభాతవార్త : మత సామరస్యానికి ప్రతీకగా గత 19 సంవత్సరాలుగా ఇల్లెందులో కొనసాతున్న హజరత్ నాగుల్‌మీరా మౌళాచాన్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు నవంబర్ 22, 23 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామ సమీపంలోని ఉన్న దర్గాలో 20వ ఉర్సు ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహక కమిటీ సభ్యులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈనెల22న చాదర్ సాయంత్రం ఐదు గంటలకు హజరత్ ఖాసీం దుల్హాదర్గాహ్ షరీఫ్ నుంచి బయలుదేరనుంది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సందల్‌ను తీసుకెళ్తారు. 23న ఉదయం 8 గంటలకు భారీ ఊరేగింపు (జులూస్) ఇల్లెందులోని నెం.2బస్తీలో వెలసిన దర్గాకు సంబంధించి నమ్మికొలిచిన భక్తుల పాలిట కొంగుబంగారమవుతున్న హజరత్ ఖాసీం దుల్హాను దర్శించుకుని భక్తులు తన్మయత్తం పొందుతారు. ముందుగా హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుంచి పూలు, పండ్లు, ప్రసాదాలను



ఊరేగింపుగా హజరత్ హుస్సేన్-హుస్సేన్ నాల్‌హైదర్ ఆస్థానానికి జరఫ్‌లతో ఊరేగింపుగా తీసుకొస్తారు. అనంతరం అక్కడ జరఫ్‌ల ప్రత్యేక విన్యాసాలు భక్తులను ఆకట్టుకుంటాయి. హజరత్ హుస్సేన్-హుస్సేన్ నాల్‌హైదర్ నుంచి దర్గాకు సందల్‌ను ఉర్సుగా మాలిక్‌లు తీసుకొచ్చి దర్గాలో సమర్పిస్తారు. ఈ ఉర్సు ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున మతాలకతీతంగా పాల్గొని పూజలు నిర్వహిస్తారు. పవిత్ర సంధల్ సమర్పించే సమయంలో భక్తులు తన్మయత్తం పొందుతారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి తర్వాత వచ్చే అమావాస్యకు ముందు ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలోపాల్గొని ఆశీస్సులను పొందడం విశేషం. ఈ పూజల్లో పాల్గొనేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. 22న సందల్ కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు, 23న దావత్ హజరత్ మధ్యాహ్నం 2 గంటలకు, సలామిని సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఉర్సు ఉత్సవాలు లక్ష్మినారాయణ మాలిక్ ఆధ్వర్యంలో సర్దార్, గోడ సహకారాలతో నిర్వహించనున్నారు. ముఖ్యంగా ఉర్సు ఉత్సవాల్లో ఉచిత దర్శనంతో పాటు, అన్నధాన కార్యక్రమం నిర్వహించడం విశేషం. ముందస్తుగా సత్యనారాయణ పురం గ్రామం నుంచి దర్గావరకు ఉన్న రహదారికి ఇరుపక్కల శుభ్రం చేస్తున్నారు. దర్గా పరిసరాలను కమిటీ ఆధ్వర్యంలో ఉర్సుకు వచ్చే భక్తులకు అనువుగా ఏర్పాట్లను ముమ్మరం చేశారు.




## డైల్‌వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

గుండాల, నవంబరు 18 ప్రభాతవార్త : గత 19 రోజులుగా డైల్‌వేజీ వర్కర్లు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేపడుతున్నా పట్టించుకోవడంలేదని తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు నాయకులు ఎస్కే షాహిద్, బానోత్ నరేందర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో డైల్‌వేజీ వర్కర్లు శుక్రవారం చేస్తున్న దీక్షకు వారు మద్దతుతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళతరబడి ఎలాంటి ఉద్యోగ భద్రతలేకుండా చాలీ చాలని వేతనంతో పాలకులు వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. ఆశ్రమ పాఠశాలలో డైల్‌వేజీ వర్కర్లు ఉద్యోగ భద్రత లేకున్నా పెరిగిర ధరలకు అనుగుణంగా వారు చేసే పనికి దగ్గ వేతనాన్ని ప్రభుత్వం అమలుచేసి వారి డిమాడ్లను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గత 10 సంవత్సరాల కాలంలో సుమారు 20 మంది వర్కర్లు మరణించారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్దతి ఉండదని చెప్పిన ప్రభుత్వం ఇపటి వరకు ఎమీచేయలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరంచి ఆదుకోవాలని సూచించారు.

## ఉద్యమకారునికి ఆర్థిక సహాయం

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని శివాలయంలో రెండు నెలల క్రితం అర్ధరాత్రి చొరబడ్డ దొంగలు భీభత్సం సృష్టించి కాపలాదారునిగా ఉన్న కిషన్ పాషిని గాయపరిచిన విషయం విధితమే. ఆ సంఘటనలో గాయపడిన వ్యక్తి తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కావడం విశేషం. 16వ వార్డుకు చెందిన నిరుపేద కిషన్ పాసి గాయాలతో కోమాలోకి వెళ్లడంతో ఆపరేషన్ కూడా చేయాల్సి వచ్చింది. తక్షణమే స్పందించిన తెలంగాణ ఉద్యమకారుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ తన సహచరుల సహకారంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థిక సహకారం చేసేందుకు నిర్ణయించారు. దీనితో శుక్రవారం కిషన్ పాసి ఇంటికి వెళ్లి రూ.20 వేల నగదును ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ



ఉపాధ్యక్షుడు పెండ్యాల హరికృష్ణ, విద్యావంతుల వేదిక సీనియర్ నాయకులు ములుగునూరి రమేష్‌గౌడ్, సీనియర్ నాయకులు అజ్మీర భావ్‌సింగ్‌నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, టీఆర్ఎస్ నాయకుడు పాలడుగు రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక తెలంగాణ సైన్సు సంబురాలు



ఇల్లెందు, ప్రభాతవార్త : చెకుముకి టెస్ట్ పాఠశాల స్థాయి ట్యాలెట్ పరీక్ష ఇల్లెందులోని సింగరేణి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైంటిఫిక్ సమాజం కోసం విద్యార్థి శాస్త్రీయ విద్యా దృక్పథాన్ని అలవర్చుకోవడానికి, సమాజంలో ఉన్న మూడ నమ్మకాలని తొలగించడానికి నవ్య నూతన సామాజిక సైంటిఫిక్ ఆలోచనలు పెంపొందించడానికి ఉపయోగపడే విధంగా సైన్స్ సంబురాలు పాఠశాల స్థాయి ట్యాలెంట్ టెస్ట్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ టెస్ట్‌లో పాల్గొన్న వారికి మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ఎంపిక చేసి బహుమతుల ప్రధానోత్సవం రాష్ట్రాస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు నగదు అవార్డులతో జన విజ్ఞాన వేదిక బహుమతులు ప్రధానం చేయనున్నదని తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ గొగ్గెల లక్ష్మినారాయణ, సహాయకులు సురేష్, రాజాగౌడ్, సీనియర్ ఉపాధ్యాయులు నరసమ్మ, వీరభద్రయ్య, ఎ.శ్రీనివాసరావు, భట్టు వీరన్న పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యాగాలను వ్యతిరేకిస్తూ బ్యాంకింగ్ ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, డివిజన్ కార్యదర్శి నజీర్ అహ్మద్ తెలిపారు. దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను వ్యతిరేకిస్తూ నేటి నుంచి సమ్మెకు పిలుపునిచ్చిందన్నారు. ఔట్‌సోర్సింగ్ విధానంతో కొన్ని కార్యకలాపాలు నిలిచిపోనున్నాయని అన్నారు. ప్రయివేటు బ్యాంకులు మాత్రం యథాతదంగా నడుస్తాయన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను కల్పించడం వల్ల ఖాతాదారుల సొమ్ముకు, భద్రతకు విఘాతం కలుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఉద్యోగాలతో పాటు ఉద్యోగాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం లేకపోలేదని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. జంగంపల్లి మోజేశ్, రాఘవేంద్రరావు, కృష్ణ, భైరవేని సదానందం పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజ, అన్నదానం

**కామేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:** కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 15వ,రోజు రామకృష్ణాపురంకు చెందిన భాగం రామారావు వారి కుటుంబ సభ్యులు శుక్రవారం అయ్యప్ప పడిపూజను నిర్వహించి, అన్నదానం చేశారు. నిత్యాన్నదాన కార్యక్రమానికి రూ.18,118లు భాగం రామారావు స్వామి వితరణగా అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## 21న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

టేకులపల్లి, ప్రభాతవార్త : టేకులపల్లిలోని భవాని శంకర స్వామి సహిత శ్రీ గోవిందమాంబా సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఈనెల 21న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఉన్నట్లు ఆలయ పూజారి మంతోజు పవన్‌కుమార్ ఆచార్యులు తెలిపారు. 21వ తేదీ దేవాలయంలో ఉదయం ఐదు గంటల నుంచి శ్రీ భవాని శంకరస్వామి వారికి రుద్రాభిషేక ర్యాక్రమాలు ఉంటాయని సాయంత్రం ఐదు గంటలకు భక్తులందరి చేత సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం ఉంటుందని తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని ఆయన కోరారు.

## డయల్ యువర్ చైర్మన్‌కు విశేష స్పందన




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలోని 24వార్డులలో గల సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకునేందుకు గతంలో ఎన్నడూ లేని విదంగా మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు డయల్‌యువర్ ఛైర్మన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ ఛైర్మన్ కార్యక్రమానికి వివిధ సమస్యను 36 మంది నేరుగా ఛైర్మన్‌కు విన్న వించారు. కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని తెలిపారు. గ్రామపం చాయతీ నుంచి పురపాలకంలో విలీనమైన బస్తీలలో సరైన రహదా రులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆంకుశ్‌షావళి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభం



టేకులపల్లి, ప్రభాతవార్త : టేకులపల్లి మండల కేంద్రంలో న్యూలైఫ్ మల్టీ స్పెషాలిటీ ప్రవేటు ఆస్పత్రిని కొత్తగూడెం ఆర్‌బి డీఎస్‌పి నందిరాంనాయక్ శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ శంకర్‌నాయక్, డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో ఈ ఆస్పత్రి నిర్వహణ జరగనుంది. ఈ వైద్యశ్శాలలో నలుగురు వైద్యులు ఉంటారని, నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు. రోగులకు సరిపడ బెడ్స్‌తో పాటు అన్ని రకాల ఎక్యూమెంట్స్ ఆస్పత్రిలో ఏర్పాటు చేశామన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో దూరప్రాంతాలకు వెళ్లలేని వారందరికీ అందుబాటులో ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రవటే వైద్యశాల అయినప్పటికీ ఈ ప్రాంతంలో ఎక్కువగా గిరిజన పేదలే ఉంటారని కనుక కొంత సేవా దృక్భథంతో వైద్యశాల ద్వారా ఆదుకోవాలని డీఎస్‌పి సూచించారు. కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్, వాంకుడోత్ సీతారాములు, స్థానికులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*దమ్మపేట, నవంబర్ 18 ప్రభాతవార్త:*
పేదల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధేయమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో 13మందికి చెక్కులు పంపిణీ చేసిన మెచ్చా మాట్లాడుతూ పేదింట ఆడబిడ్డల వివాహాలు భారం కాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆడబిడ్డల తల్లిదండ్రులకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని అనేక సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం



పేరంటాల చెరువులో చేప పిల్లలను వదిలారు. మత్స్యశాఖ ద్వారా నియోజకవర్గంలో 222 చెరువులకు గాను 49,41,720 చేప పిల్లలను ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం దమ్మపేటలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరావు, సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరావు, ఎంపిటిసి సోడెం వెంకటలక్ష్మి, దొడ్డా రమేష్, దారా యుగంధర్, బుడే, యార్లగడ్డ బాబు, అబ్దుల్‌జిన్నా, పగడాల రాంబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.




## నారాయణపురంలో ఆర్ఓఎఫ్ఆర్ గ్రామసభ



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో శుక్రవారం ఆర్ఓఎఫ్ఆర్ గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో నారాయణపురం పంచాయతీ పరిధిలోని పోడు భూముల సర్వేకు సంబంధించిన వివరాలను గ్రామసభలో చదివారు. పోడు సాగుదారులు సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, సర్పంచ్ కంగాల పరిమేష్, చిన్నంశెట్టి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, అటవీ అదికారులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త:*
స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కర్నాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. బూత్‌ల వారీగా ఓటరు సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 18సంవత్సరాలు నిండిన వారికి నూతన ఓటరు నమోదుతో పాటు, ఓటరు జాబితాలో సవరణలు, మరణించిన వారి, ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారి వివరాలను జాబితాలో తొలగింపు చేయకుండా ఉన్నవాటిపై ప్రత్యేక దృష్టి సారించి సవరించాలని అన్నారు. రాజకీయ



నాయకులు కూడా ఇందుకు ఓటరు గుర్తింపు సవరణలపై, ఆధార్ అనుసంధానంపై ఓటర్లకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చల్లా ప్రసాద్, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మండల విద్యార్థికి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి



*దమ్మపేట, నవంబర్ 18 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని ఏకలవ్య మోడల్ గురుకుల విద్యార్థికి జాతీయ స్థాయి సాంస్కృతిక పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. 9వ తరగతి చదువుతున్న కె దీరజ్ అనే విద్యార్థి బెంగుళూరు ఆర్ట్స్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన జాతీయ సాంస్కృతిక ఉత్సవ పోటీలలో తెలంగాణ తరపున సంగీత విభాగంలో జాతీయ స్థాయిలో ప్రదమ బహుమతి అందుకున్నాడు. కాగా రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ బాలల దినోత్సవ ఉత్సవాలలో భాగంగా ధీరజ్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ విజయం పట్ల రొనాల్డ్ రోస్, ఏకలవ్య సొసైటీ అధికారులు, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, సర్పంచ్, పాటశాల ప్రిన్సిపాల్ కె రాజేష్, వైస్ ప్రిన్సిపాల్, మ్యూజిక్ టీచర్ ఎం చైతన్య, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## పోడుభూములపై గ్రామసభలు పారదర్శకంగా జరగాలి



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త:*
పోడుభూములకు సంబంధించి నిర్వహిస్తున్న గ్రామసభలు పారదర్శకంగా జరగాలని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి డిమాండ్ చేశారు. శుక్రవారం వ కోయరంగాపురం, మేకలబండ, గుంటిమడుగు గ్రామాల్లో పోడుసాగుదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పోడుభూముల సర్వేలో కొంతమంది పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అదికారులు ఇబ్బందులు గురిచేస్తున్నారని వీటిని సంబంధిత శాఖ సరిచేసి సాగుదారులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నేడు అశ్వారావుపేట, ఊట్లపల్లి పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రారంభిస్తారని రైతులు గమనించాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శి నెహ్రూకు ఘన సన్మానం



*కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:*
పొన్నెకల్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి గుగులోతు నెహ్రూ బదిలీ కావడంతో శుక్రవారం పాలకవర్గం గ్రామస్తుల సమక్షంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ సభ్యులు బానోతు వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, ఉప సర్పంచ్ శిలాసాగరపు రజిత, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ప్రసంగించారు. పొన్నెకల్లు కార్యదర్శిగా 3సంవత్సరాలుగా బాధ్యతలు సక్రమంగా నిర్వహించి, పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొంది ( పంచాయితీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటంలో వారి పాత్ర మరువలేనిదని, ఈ కార్యక్రమంలో ఏఈవో బి.మహేష్, యూత్ నాయకులు వల్లభనేని అశోక్, పిఎస్ హెచ్ఎం ఎస్‌కె నాగుల్‌మీరా, వార్డు మెంబర్లు శిలసాగర్పు నాగేశ్వరరావు, కుర్ర శ్రీకాంత్, గుగులోతు వీరన్న, గ్రామ పెద్దలు గింజల వెంకటనారాయణరెడ్డి, కోదాట సైదయ్య, నూకల శ్రావణ్, అంగన్వాడీ టీచర్లు గుగులోతు ఝాన్సీ, జ్యోతి, పంచాయితీ సిబ్బంది గద్దల రమేష్, నూకల రమేష్, నాగండ్ల రంగారావు, మాలపోలు చంద్రశేఖర్, గొర్ల కరుణాకర్‌రెడ్డి, నాగళ్ళ రంగయ్య, నాగళ్ళ రాఘవయ్య, బంక నాగేశ్వరరావు, అనుమంచినేని రమేష్, రవి, సీతారమయ్య, వెంకటనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*దమ్మపేట, నవంబర్ 18 ప్రభాతవార్త:*
దమ్మపేట మండలంలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కెవి విద్యుత్ లైన్‌లు అంకంపాలెం, నాగుపల్లి, నాచారం ఉపకేంద్రాల పరిధిలో గ్రామాలలో విద్యుత్ లైన్‌లు మరమ్మత్తులు చేస్తున్న నేపధ్యంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు గమనించాలని కోరారు.

## నేడు నారంవారిగూడెం పరిధిలో విద్యుత్ నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మండలంలోని నారంవారిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నేడు(శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కెవి విద్యుత్ లైన్‌లు మరమ్మత్తులు చేస్తున్న నేపధ్యంలో సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు గమనించాలని కోరారు.

## పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

*కామేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:*
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం జరిగింది. గోవింద్రాల వాస్తవ్యురాలు మొదటి కాన్పు కొరకు కామేపల్లిఝురు రాగా పొద్దున నుండి నొప్పులు రావడంతో సబ్ సెంటర్ ఏఎన్ఎం ఉషా, ఆశా కార్యకర్త ఆ గర్భిణీ స్త్రీని పిహెచ్‌సికి తీసుకుని రాగా శుక్రవారం ఉదయం 4:35గంటలకు మగబిడ్డకు జన్మనిచ్చిందని డాక్టర్ వేముల స్రవంతి తెలిపారు. బిడ్డకు టీకాలు, ఇచ్చి తల్లికి కేసీఆర్ కిట్‌ను అందజేశారు. ఈ



కార్యక్రమంలో స్టాఫ్ నర్సు పుష్పలత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తరూపును సంతరించుకున్న మండల పరిషత్ కార్యాలయం

**-పాత భవనానికి మర్మమత్తులు పూర్తి**

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 18

సింగరేణి మండల ప్రజాపరిషత్ కార్యాలయం కొత ్తరూపును సంతరించుకుని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. కొన్నేళ్ల క్రితం నిరి ్మంచిన ఈ కార్యాలయం వర్షాలకు కురవడంతోపాటు బండలు కుంగిపోయి అస్తవ్యస్తంగా మారింది. మండల విస్తీర్ణం పెద్దది కావటంతోపాటు ప్రతి నిత్యం వందలాది మంది ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునే క్రమంలో మ ండల పరిషత్ కార్యాలయానికి వచ్చినపుడు సరైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కార్యాలయం దుస్తితి చూసి ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్‌ల సమన్వయంలో కార్యాలయ మరమ్మత్తులకు శ్రీకారం చుట్ ్టరు. గతంలో ఆపీసు గదులలో ఏర్పాటుచేసిన బండలు కుంగిపోవడంతో అధికారులు విధుల



నిర్వహణకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. మహిళా ఉద్యోగులకు సైతం టాయిలెట్ సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడేవారు. ఇకపోతే వివిధ పంచాయతీల నుండి వచ్చే ప్రజలకు సైతం తాగునీరు అందుబాటులో లేకుండా ఇబ్బందులకు గురయ్యేవారు. ఎంపిడివో, ఎంపిపిల సహకారంతో సుమారు రూ. 10లక్షల వ్యయంతో టైల్స్ ఏర్పాటుతో పాటు టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, కంప్యూటర్లు ఏర్పాటుచేసారు. దీంతో నేడు ఎంపిడివో కార్యాలయం నూతన శోభను సంతరించుకుంది. భవనంపై నూతనంగా శ్లాబు వేయడంతోపాటు నీటి సరఫరాను



పునరుద్దరించారు. కాగా ఈజీఎస్‌కు సంబంధించి ప్రత్యేక గదిని ఏర్పాటుచేసారు. సందర్శకులకు ప్రత్యేక బల్లలు ఏర్పాటుచేయడంతోపాటు సమావేశ మందిరంలో నూతనంగా చైర్లను కొనుగోలు చేసారు. ఎంపిడివో ,ఎంపిపి గదులలో ప్రత్యేక కుర్చీలు ఏర్పాటుచేసారు. శిథిలావస్తకు చేరుకున్న కార్యాలయానికి మరమ్మత్తులు చేయడంతో ప్రభుత్వ కార్యాలయాలు మౌలిక సదుపాయాలు సమకూరిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటాయనేది ఈ కార్యాలయాన్ని పరిశీలిస్తే అర్దం అవుతుంది.




## దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 18

చేతన్ పౌండేషన్ వ్యవస్తాపకులు రవి వెనిగళ్ల జన్మదిన సందర్భంగా శుక్రవారం కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో దివ్యాంగుడు షేక్ మస్తాన్‌కు ట్రై సైకిల్‌ను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. పి రామారావు మాట్ా్లడుతూ బాజుమల్లాయిగూడెంకు చెందిన దివ్యాంగుడు రోజు వారి కార్యకలాపాలకు ఇబ్బంది పడుతుండటం తమ దృష్టికి వచ్చిందని, చేతన్ ఫౌండేషన్ ఖమ్మం వారికి తెలియజేయగా ట్రైసైకిల్ అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, బాజుమల్లాయిగూడెం సర ్పంచ్ కోరం కోటమ్మ, చేతన్ ఫౌండేషన్ సభ్యులు నవీన్, రషీద్, సురేష్ పాల్గొన్నారు.

# యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**హాజరుకానున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యే రాములునాయక్**

వైరా,నవంబర్18,ప్రభాతవార్త:

ఈ నెల20వ తేదీ ఆదివారం వైరా పట్టణంలోని కమ్మవారి కళ్యాణ మండపం నందు అమరజీవి నాగటి నారాయణ ప్రాంగణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జివి.నాగమల్లేశ్వ రరావు, పారుపల్లి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం వైరాలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని రూపొందించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్



విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, ఖాళీ పోస్టుల భర్తీ, ఎఫ్ఎల్ఎస్ అమలు తీరు, పాఠశాలల గ్రాంట్స్, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం తదితర సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యచరణ మహాసభలో రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావా రవి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, రాష్ట్ర నాయకులు చావా దుర్గాభవాని, బండి నర్సి ంహారావు, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఉదయం 9గంటలకు వైరా బస్టాండ్ నుండి ర్యాలీ ప్రారంభమవుతుందని, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంం అధ్యక్షులు పైడిపల్లి శరత్‌బాబు, సహాధ్యక్షులు షేక్ రంజాన్, ప్రధాన కార్యదర్శి ఏ.సుధాకర్, కోశాధికారి డి.రామకృష్ణ, పిల్లలమర్రి మురళీకృష్ణ, చల్లా కృష్ణారావు, సామినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 18

యుటిఎఫ్ జిల్లా 5వ మహాసభలు ఈనెల 20న వైరాలో జరగనున్న క్రమంలో కారేపల్లిలో శుక్రవారం మండల టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర ్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. సిపిఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయులచే సంతకాల సేకరణ కార్యక్రమం కూడా ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి బానోతు మంగీలాల్ మాట్లాడుతూ జిల్లా మహాసభలలో ప్రదానంగా విద్య-వర్తమాన అంశాలు అనే అంశంపై విద్యావేత్తలు, మేదావులు, ప్రజాప్రతినిధులు చర్చించనున ్నట్లు చెప్పారు ఈ మహాసభల్లో ఎంఎల్‌సి నర్సిరెడి ్డతో పాటు సంఘ రాష్ట్ర నాయకులు చావా రవి,కె జంగయ్యలు పాలో ్గంటారన్నారు. సిపిఎస్ విధానం ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలకు నష్టం చేకూర్చే విధంగా ఉందని రద్దు చేయాలని సంతకాల సేకరణ చేపట్టామని సేకరించిన సంతకాలను రాష్ట్రపతికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, నాగలక్ష్మీ ,రామారావు, జుబేదా, లకుపతి, వెంకటేశ్వరరావు, సుధారాణి, శ్రీదేవి పాల్గొన్నారు

## మానవ మృగం అస్తాబును ఉరితీయాలి

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 18

దేశ రాజదానిలో ఓ అమ్మాయిని ఆరు నెలల క్రితం అస్తాబు అనే నరరూప రాక్షసుడు మోసం చేసి హత్య చేసారని, ప్రజాకోర్టులో ఉరితీయాలని ప్రగతిశీల మహిళా సంఘ జిల్లా నాయకురాలు వై జానకి అన్నారు., సంఘటనలు జరిగినపుడు తక్షణమే బాధితులకు న్యాయం జరిగే విదంగా చట్టాల్లో మార్పులు తీసుకరావాలన్నారు. ఈ సమావేశంలో కళావతి, కవిత, శాంతి,సుగుణ, చంద్రమ్మ,యశోద, సంద్య పాల్గొన్నారు.

## అవార్డులు అందుకున్న వాణి వివేకానంద విద్యాలయం విద్యార్థినిలు

వైరా,నవంబర్18,ప్రభాతవార్త:

స్థానిక వాణి వివేకానంద విద్యాలయంలో శుక్రవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. వాణి వివేకానంద విద్యాలయం వైరా విద్యార్థులు మధిరలో 15,16 తేదీల్లో జాతీయస్థాయి మధిర బాల ఉత్సవాల్లో ఉన్న వాణి వివేకానంద విద్యాలయం విద్యార్థులు జాతీయస్థాయిలో గ్రూప్ డాన్స్ మొదటి బహుమతి గెలుపొందారు. తర్వాత సోలో డాన్స్‌ఉ మొదటి బహుమతి గెలుపొంది ఉన్నారు. అలాగే నీతోడు చాటుకో జూనియర్ విభాగంలో నాల్గో తరగతికి చెందిన సాయి ప్రవీణ్ తృతీయ బహుమతి సాధించుకున్నారు. ఈ సందర్భంగా వైరా శాసనసభ్యులు రాములునాయక్ విద్యార్థులను, డాన్స్‌మాస్టర్ కిరణ్, స్కూల్ మేనేజ్‌మెంట్ వారికి అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమంలో మరెన్నో భవిష్యత్తులో హరించి మరెన్నో బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా



మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఏఎంసి చైర్మన్ రత్నం, జూలురుపాడు టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రంగారావు, మోది రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఫణితి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ దేవరకొండ కిరణ్, స్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వరరావు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రామారావుకు సన్మానం

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 18



పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాద్యతలు చేపట్టిన ఎస్ఐ పి రామారావును శుక్రవారం లంబాడీ హక్కుల పోరాట సమితి నేతలు కలిసి శాలువా కప్పి సన్మానించారు. గతంలో పనిచేసిన ఎస్ఐ కుశకుమార్ బదిలీపై వెళ్లగా ఆయన స్తానంలో రామారావు ఇటీవల బాద్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు బాదావత్ అనిత, గుగులోతు రమేష్‌నాయక్, గుగులోతు విజయబాయి, ఉపాధ్యక్షులు మూడు రమేష్, బాబూరావు, గుగులోతు ప్రసాద్ పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా,నవంబర్8,ప్రభాతవార్త:

వైరా మండలం విప్పలమడక గ్రామంలో పర్యటించిన వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఇటీవల మరణించిన ఏలూరు వెంకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గరికపాడులో పర్యటించిన మదన్‌లాల్ ఇటీవల విదునయత్ షాట్‌సర్క్యూట్‌తో ఇళ్ళు కాలిపోయిన గౌరవరపు మోహన్‌రావు పరామర్శించి సంబంధిత రెవెన్యూ, విదునయత్ సంబంధిత అధికారులతో మాట్లాడి కనుక్కోవాలని కోరారు. ఇటీవల మాతంగి శ్రీను, తేలూరి పిచ్చారావులు గుండె సంబంధిత చికిత్స చేయించుకున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంకమ్మ తదితరులు పరామర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణానికి స్థలం అందించిన వేమిరెడ్డి కళావతిని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపిటిసి ఆదినారాయణరెడ్డి, వేముల కోటేశ్వరరావు, మాధవరెడ్డి తదితరులు పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ



కార్యక్రమంలో పారుపల్లి నాగం, మేడా రాంబాబు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మేడా శ్రీనివాసరావు, విజయరాజ్, కొండయ్య, ఏలీషా, శ్యామ్‌సన్, సందీప్, నర్సి ంహారావు, సంగీతం నరసరావు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు అభివృద్ధికి కృషిచేస్తాం

**- రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి**

*కల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

కల్లూరు అభివృద్ధికి కృషిచేస్తామని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డిలు అన్నారు. శుక్రవారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన కల్లూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ కల్లూరుతో మంచి అనుబంధం ఉందని, కల్లూరు అభివృద్ధికి కృషిచేస్తామని, కల్లూరులో త్వరలో అన్ని గ్రామపంచాయితీలలో పర్యటించి, సమస్యలు పరిష్కారం కోసం కృషిచేస్తామని పేర్కొన్నారు. కల్లూరులో బస్టాండ్ అభివృద్ధికి, మౌలిక వసతుల అభివృద్ధికి కృషిచేస్తామని హామి ఇచ్చారు. మరి కొద్ది రోజుల్లో ఆయా గ్రామపంచాయితీలలో సమస్యల పరిష్కారం కోసం పర్యటనలు చేసి స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని



హామీ ఇచ్చారు. అనంతరం వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. కల్లూరు ప్రధాన సెంటర్‌లో అటూ, ఇటూ మూడు కిలోమీటర్ల మేరా జనం రద్దీతో ట్రాఫిక్‌కు మూడు గంటలపాటు రద్దీ ఏర్పడింది. కల్లూరు ఎస్సై కొండలరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను నవరించారు. 31 గ్రామపంచాయితీల నుండి టీఆర్ఎస్ గ్రామశాఖల ద్వారా సుమారు 11 వేల మంది జనాలను తరలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి,



తాతా మధు, ఎంపీపీ బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్, నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేని రఘు, పాలెపు రామారావు, పెడకంటి రామకృష్ణ, ఎంపిటిసి ఉప్పు సుబ్బారావు, సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, చిన్నకోరుకొండి సొసైటి చైర్మన్ వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు ప్రముఖులు, ఆయా గ్రామల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వరదలా తరలివచ్చిన కార్యకర్తలు

**-కోలాట నృత్యాలు, ఆదివాసీ కళాకారులు, గిరిజన సాంప్రదాయ నృత్యాలతో తల్లాడ కళకళ**

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 18*

రాజ్యసభ సభ్యులుగా ఎంపికై తొలిసారిగా సత్తుపల్లి నియోజకవర్గానికి వచ్చిన రాజ్యసబ సభ్యులు బండి పార్ధసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర అభినందన సభ కార్యక్రమానికి కార్యకర్తలు వరదలా తరలివచ్చారు. బండి పార్ధసారధి రెడ్డి హెటిరో పార్మాసిటిలో పనిచేసే ఉద్యోగులు దాదాపు 2వేల కార్లతో





పార్ధసారధిరెడ్డికి మద్దతుగా తరలిరావడంతో తల్లాడ పట్టణంలో ఎక్కడ చూసినా జనమే కనిపించారు. క్రీస్తు జ్యోతి కళాశాల నుండి ఓపెన్ టాప్ వాహనంపై మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామ నాగేశ్వరరావు, రాజ్యసబ సభ్యులు పార్ధసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి తాతా మధుసూధన్, పినపాక వైరా ఎంఎల్ఏలు రేగా కాంతారావు, రాములు నాయక్, జడ్పిచైర్మన్ లింగాల కమల్‌రాజ్, చైర్మన్ సాయిచంద్, వాహనంపై నిలబడి వస్తుండగా కోలాట మహిళలతో కార్యకర్తలు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రింగ్‌రోడ్ వద్ద ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నామా, రవిచంద్ర, పార్ధసారధిలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో తెరాస ప్రతిష్టను పెంపొందించేలా కృషి చేస్తామని, తమకు పెద్ద ఎత్తున స్వాగతం పలికిన కార్యకర్తలకు అభినందనలు తెలుపుతూ ప్రతి ఒక్కరు తెరాస ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమానికి ముందు నాయకులకు ప్రత్యేక వాహనంలో గజమాల అలంకరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, జడ్పిటిసి ప్రమీల, రెడ్డం వీరమోహనరెడ్డి, డి వెంకట్‌లాల్, డి భద్రరాజు, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, తూము శ్రీనివాసరావు, ఎన్ వెంకట్,



దగ్గుల శ్రీనివాసరెడ్డి, జివిఆర్, షేక్ ఈసూబ్ పాల్గొన్నారు

**ఏసిపి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు**

వైరా ఏసిపి ఎంఎ రహమాన్ ఆధ్వర్యంలో వైరా, మధిర సిఐలు సురేష్, వడ్డెపల్లి మురళి సమక్షంలో దాదాపు 60 మంది సిబ్బంది బందోబస్తు పర్యవేక్షించారు. ఉదయం నుండే సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి సురేష్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్



*కామేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని అన్ని వాటర్ ట్యాంక్‌లలో క్లోరినేషన్ చేసినట్లు సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్ శుక్రవారం తెలిపారు. అదే విధంగా నర్సరీ స్థలంలో ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో క్లీనింగ్ పనులు చేపట్టి మొక్కలను షిఫ్టింగ్ అండ్ గ్రేడింగ్ చేశామన్నారు. ఆయా కార్యక్రమాలను పంచాయితీ సెక్రటరీ పెండ్ర అనిల్ కుమార్ పర్యవేక్షించారు. అదే విధంగా నీటి కోసం వినియోగిస్తున్న మంచినీటి బావిలో కూడా క్లోరినేషన్ చేయటం జరిగిందని తెలిపారు.

**నేడు పొన్నెకల్లు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు**

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కామేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్ 33/11కెవి సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మత్తులను ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. పొన్నెకల్లు టౌన్ ఫీడర్, బండిపాడు ఫీడర్, పుల్లురు ఫీడర్, వీఆర్ బంజారలో ఉన్న గ్రామాలకు కరెంట్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## ఇంటి పన్నులు చెల్లించండి

*కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో ఇంటి పన్నులు, లైసెన్స్ ఫీజులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్ ప్రజలను, వ్యాపారులను కోరారు. ఈ మేరకు మైకు ద్వారా శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అనంతరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## సీనియర్ వాలీబాల్ మహిళల, పురుషుల జిల్లా జట్ల ఎంపికలు

*కల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పురుషుల, మహిళల జట్ల ఎంపికలు ఈ నెల 20వ తేదీన ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలకల కల్లూరు క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ బాధ్యులు, అధ్యక్షులు వసరి నాగేంద్రకుమార్, వాలీబాల్ అసోసియేషన్ సంఘ బాధ్యులు తెలిపారు. ఆసక్తి ఉన్నటువంటి క్రీడాకారులు ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం గం. 9.00లకు కల్లూరునందు సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు వ్యాయామ విద్యా విభాగం తప్పెట లక్ష్మీనరసయ్య, వ్యాయామ దర్శకుడు వసుపులేటి వీరరాఘవయ్య, వ్యాయాయ ఉపాధ్యాయులు 9440669401 నంబరును సంప్రదించాలని కోరారు.

## ముదురు ఆయిల్‌ఫామ్ తోటలను పరిశీలించిన నిపుణుల బృందం



*కల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలోని ముదురు ఆయిల్‌ఫామ్ తోటలలో గానోదర్మా తెగులు, సర్పిలకార తెల్లదోమ ఉదృతిని పరిశీలించి, రైతులకు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేసి నివేదికలు ఇవ్వడానికి శుక్రవారం నిపుణుల బృందం పర్యటించింది. ఈ నిపుణుల బృందంలో రిటైర్డ్ శాస్త్రవేత్త డా.బి.ఎన్.రావు, రిటైర్డ్ ఆయిల్‌ఫెడ్ అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఖమ్మం ఉద్యాన అధికారి జి. సందీప్‌కుమార్, కొత్తగూడెం ఉద్యాన అధికారి కె. కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా కల్లూరులోని లక్కినేని కృష్ణ ఆయిల్‌పామ్ తోటలను సందర్శించి రైతులకు సూచనలుచేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. మీనాక్షి, ఆయిల్‌పామ్ నర్సరీ ఇంఛార్జి జగదీష్, రైతులు దొడ్డపనేని కృష్ణయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులకు ఘన స్వాగతం



*పెనుబల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త*

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై మొట్టమొదటిసారిగా సత్తుపల్లి నియోజకవర్గానికి విచ్చేయుచున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రలకు అడుగడుగున వియం. బంజర్‌లో భారీ జన సమూహంతో మోటార్ సైకిల్ ర్యాలీలతో ఘన స్వాగతం పలికారు. వీయం. బంజర్ శివారులోని సాగర్ కాలువ నుండి వియం. బంజర శివారు వరకు ప్రజలు నీరాజనం పలికారు. సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన అభినందన సభకు హాజరయ్యేందుకు సమయం మించి పోవడంతో వియం. బంజంలో ప్రసంగాలు రద్దు చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 18*

తల్లాడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా ఈనెల 19న ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రాజేష్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిదిలోని అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని ఆయన చెప్పారు.

# పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం: మంత్రి పువ్వాడ

## -కెసిఆర్‌ను ఆశీర్వదించండి
## -ఎమ్మెల్యే కందాళ





*నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:*
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల పక్షపాతి అని, రైతుల కోస ం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన చెప్పారు. శుక్రవారం పైనంపలి ్ల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలలో మొట్టమెదటి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో 220 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం ఇరవై నాలుగు గంటల పాటు కరెంటు, వ్యవసాయంకు సాగుకు నీళ్ళు, అన్నీ సమృద్ధిగా ఇవ్వడంతో రెండు పంటలు పండుతున్నాయని ఆయన అన్నారు. కరోనా సమయంలో కూడా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందని ఆయన చెప్పారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారని ఆయన చెప్పారు. జిల్లాలోని అందుబాటులో ఉన్న మిల్లులకే కొనుగోలు చేసిన ధాన్యంను తరలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యంలో మిల్లర్‌లు తరుగు తీయకుండా చూడాలని ఆయన చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆయన చెప్పారు. పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన చెప్పారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యంను స్దానికంగా ఉన్న మిల్లులకే తరలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్, జాయింట్ కలక్టర్ మధుసూదనరావు, డిఆర్‌డివో పిడి విద్యాచందన, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఎంఇవో రాములు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జా రమ్య, స్దానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత, నేలకొండపలి ్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపలి ్ల, నేలకొండపలి ్ల పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు, అనగాని నర్సింహారావు, మారగాని పద్మారావు, గార్లపాటి నర్సింహారావు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగ బాల బాలికలు సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:*
ఈ నెల 22వ తేదీన ఖమ్మం నగరంలోని నయాబజార్ హైస్కూల్‌లో గల భవిత కేంద్రం నందు ఎలెమ్కో, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ బాల బాలికలకు ప్రత్యేక శిభిరంను ఏర్పాటు చేసారని మండల విద్యాశాఖ అధికారి బి.రాములు శుక్రవారం స్దానిక విలేకరులకు తెలిపారు. ఈ శిభిరంలో దివ్యాంగ బాల బాలికలకు అవసరమైన సహాయ పరికరాలు, మూడు చక్రాల సైకిళ్ళు, చక్రాల కర్చీలు, చెవిటి మిషన్‌లు, మానసిక వికలాంగులైన పిల్లలకు ట్రైనింగ్‌కు కావలసిన సామాగ్రి ఉచితంగా ఇస్తారని ఆయన చెప్పారు. ఈ శిభిరంకు వెళ్ళే బాల బాలికలు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, 2ఫోటోలు, వికలాంగుల సర్టిఫికెట్‌లను తమతో పాటు తీసుకు వెళ్ళాలని ఆయన చెప్పారు. ఈ శిభిరంను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. ఈ శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మిగతా వివరాలకు ఐఅండ్‌డి ఉపాధ్యాయులు ఎస్.సాంభశివరావు సెల్ నెంబర్ 9247842317, టి.శ్రీనివాసరావు సెల్ నెంబర్ 9949187547 సంప్రదించాలని ఆయన చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*
రా ష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. శుక్రవారం చెరువుమాధారం, నేలకొండపలి ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు, బోదులబండ గ్రామాల నందు పిఏసిఎస్, ఐకేపిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జా రమ్య, స్దానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత, నేలకొండపలి ్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, పైనంపలి ్ల, నేలకొండపలి ్ల, రాజారామ్‌పేట, బోదులబండ పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, పగిడిపత్తి శ్రీను, అనంతు కాశయ్య, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కనమర్లపూడి రాము, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు, అనగాని నర్సింహారావు, మారగాని పద్మారావు, గార్లపాటి నర్సింహారావు,

## హస్నాబాద్‌లో సమస్యలను పరిష్కరించండి



*తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామ పంచాయితీలో సమస్యలను పరిష్కరించాలని సీపీఎం గ్రామ శాఖ పంచాయితీ కార్యదర్శి ఉషాకు వినతిపత్రం శుక్రవారం అందించారు. పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పల్లి రమేష్ మాట్లాడుతూ. పాలకవర్గం ఏర్పడి 3సంవత్సరాలు గడిచిన ఇంత వరకు గ్రామాల్లో ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని రోడ్లన్నీ వర్షం వసేనత బురదమయంగా మారుతుందన్నారు. వడ్ల బజారు యాదవ బజార్‌లో సీసీ రోడ్డు నిర్మించాలని,సైడ్ కాల్వలు శుభ్రం చేయించాలని, చేతిపంపులు మరమ్మత్తులు చేయించాలన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు రాని రోజు గ్రామంలో నీటి సమస్య ఎదురవుత ందని, రోజు విడిచి రోజు తడి చెత్త, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులో డంప్ చేయాలన్నారు. పంచాయితీ బిల్లింగ్‌ను మంజూరు చేయాలని దోమల నివారణకై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయితీ పాలకవర్గం ప్రతి 3నెలలకు ఒకసారి సమావేశమై గ్రామాభివృద్ధికి పాటపడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పద్మప్రియ, సీపీఎం నాయకులు మోటపోతుల శ్రీను, సత్తిబాబు, పురం మల్లయ్య, రాజేష్, గోపి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడుగా మారిన కలెక్టర్



*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*
జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఉపాధ్యాయుడుగా మారి విద్యార్ధులకు పాఠ్యాంశాలు భోదించిన సంఘటన శుక్రవారం పైనంపలి ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగింది. తొలుత పాఠశాలలోని మూడు, నాలుగు తరగతులకు చెందిన విద్యార్ధుల పఠనా సామర్ధ్యాన్ని ఆయన పరీక్షించారు. సంఖ్యలు, అంకెలు, పాఠాలకు సంభందించిన వివిద అంశాలను ఆయన విద్యార్ధులను అడిగి సమాధానాలు రాబట్టారు. మూడు,నాలుగు తరగతి విద్యార్ధులను ఒకే చోట కల్పి కూర్చోబెట్ట వద్దని, వేర్వేరుగా కూర్చోబెట్టాలని జిల్లా కలక్టర్ ఉపాధ్యాయులకు చెప్పారు. అలాగే, ఆదే పాఠశాల ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలోని ఒకటవ తరగతి విద్యార్ధిని పేరును తెలుగు, ఇంగ్లీష్‌లో రాయాలని జిల్లా కలక్టర్ కోరగా సదరు విద్యార్ధిని తన పేరు ఇంగ్లీష్‌లో రాసి తెలుగులో రాయలేక పోవడంను ఆయన ప్రత్యక్షంగా చూసారు. విద్యార్ధులకు ఇంగ్లీష్‌తో పాటు తెలుగులో కూడా రాయటం నేర్పాలని ఆయన ఉపాధ్యాయులకు సూచనలు చేసారు. తెలుగు భాష విషయమై విద్యార్ధులకు ఒత్తులు, తలకట్టులు, ధీర్ఘాలు భోదించడంలో విద్యార్ధులకు కన్‌ఫ్యూజ్ లేకుండా సరళంగా భోదించాలని ఉపాధ్యాయులకు ఆయన చెప్పారు. అనంతరం పాఠశాలలో ప్రయోగశాలకు జిల్లా కలక్టర్ వెళ్లి చూడగా ఒక ట్యూబ్ లైటు, ఒక ఫ్యాన్ మాత్రమే ఉండటంతో ఆయన ఆశ్చర్య పోయాడు. ప్రతి తరగతి గదిలో రెండు ఫ్యాన్‌లు, రెండు ట్యూబ్‌లైట్‌లు ఉండే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆయన విద్యాశాఖ అధికారులను ఆధేశించారు. ఈ కార్యక్రమంలో డిఇవో యాదయ్య, ఎంఇవో రాములు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుందర్‌రావుకు పరామర్శ

*తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త :*



తిప్పారెడ్డిగూడెం గ్రామానికి చెందిన టీ ఆర్ఎస్ నాయకులు పిడమర్తి సందర్‌రావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీపీ బోడ మంగిలాల్‌నాయక్ తిప్పారెడ్డిగూడెం గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించి ఓదార్చారు. ఆరోగ్యం పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన త్వరగా కోలుకోవాలని కోరారు. పిడమర్తి సుందర్‌రావు అనునిత్యం ప్రజల సమస్యల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తిని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల జయమ్మ, వీరన్న, పోట్ల సూర్యచంద్రం, సంగేపోగు శ్రీనివాస్, పోలేపొంగూ ఉల్పలయ్య, పోలేపొంగు శ్రీను, తాత నాగేశ్వరరావు, పోలేపొంగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 20న వీరకాశి పట్టణంలో శివపార్వతుల కళ్యాణోత్సవం

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*
పవిత్ర కార్తీకమాసం సందర్భంగా మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ పంచాయితీ శివారు వీరకాశీ పట్టణంలో ఘనంగా శివపార్వ తుల కళ్యాణోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ చైర్మన్ ధర్మకర్తలు గురుస్వామి, మడికంటి వీరభద్రస్వామి తెలిపారు. వీరకాశీ పట్టణంలో నిర్మాణానికి 10సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా 10వ వార్షికోత్సవం నిర్వహించేందుకు స్వస్తిశ్రీ వ్యవహారిక చాంద్రమానేన శ్రీ శ/భకృత్‌నామ పవిత్ర కార్తీకమాస బహుళ ఏకాదశి ఆదివారం 20వ తేదీన శివాలయం 10వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 11గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించబడుతుందని వీరభద్రస్వామి పేర్కొన్నారు. శివాలయం నిర్మించి 10సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఏటా కార్తీక మాసంలో అభిషేకాలు ఆకాశదీపం దీపోత్సవం కళ్యాణోత్సవం మహా అన్నదానాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి మధ్యాహ్నం 12గంటలకు మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని వీరభద్ర స్వామి అన్నారు. ఈ కార్యక్రమ పర్యవేక్షకులు ఆలయ నిర్వాహకులు మడికంటి వీరభద్రస్వామి, సుగుణమ్మ, గురుమాత, మడికంటి శంకర్‌స్వామి, ధర్మపత్ని నాగమణి వారిచే ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని వీరభద్రస్వామి తెలిపారు.

# చట్ట ధిక్కరణలో ఆ మున్సిపాలిటీదే అగ్రస్థానం




**- తప్పుడు సమాచారంలో వారికి వారే సాటి**

**- అవినీతి సమాచారం అంతా గుట్టు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:*

చట్టాలు ఆశాఖ చుట్టాలన్నట్లుగా చట్టప్రకారం అడిగిన ఏసమాచారం కూడా బయటికి రాకుండా జాగ్రత్తపడుతున్నారు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో ఒకటీఅర సమాచారం అధికారికంగా ధృవీకరించి ఇచ్చినా అది ఖచ్చితంగా తప్పుడు సమాచారమయ్యి ఉంటుంది. 2014 నుంచి నేటివరకు 280కిపైన చట్టధిక్కారణ నోటీసులు అందుకున్న ఘనత ఆశాఖకే దక్కుతుంది. ఆశాఖ మరేదో కాదు మున్సిపల్ శాఖ. ఆనోటీసులు అందుకున్న మునిసిపాలిటీ మరేదోకాదు మణుగూరు మునిసిపాలిటీ. చట్టాలపట్ల ఏమాత్రం గౌరవంలేని మణుగూరు మునిసిపల్ అధికారులు, సిబ్బంది సమాచారహక్కు చట్టంకింద ఏధరఖాస్తు వచ్చినా బుట్టదాకలు చేయడం వారికి పరిపాటి అయిపోయింది. మునిసిపాలిటీ అభివృద్ధి పేరిట జరిగిన యంత్రాల కొనుగోళ్లు, వివిధ అభివృద్ధి కార్యకలాపాల్లో నిధుల దుర్వినియోగంపై అడిగిన సమాచారం, ఇంటిపన్నుల జారీలో వసూళ్లలో సిబ్బంది పాత్రపై సమాచారహక్కు చట్టం 2005కు లోబడి వివిధ రంగాల వ్యక్తులు, పౌరులు ఆర్టీ చేసుకున్న ధరఖాస్తుల్లో ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క ధరఖాస్తుకు కూడా సరైన సమాచారం ఇచ్చిన పాపాన పోలేదు. మణుగూరు మునిసిపల్ అధికారులు ఇదంతా నిర్లక్ష్యం అనుకుంటే పొరపాటే తమ తప్పులకు తామే ఆధారాలు ఇవ్వాలంటే ఎంతైనా కష్టమే కదా అని పలువురు ధరఖాస్తుదారులు వ్యాఖ్యానించడం విశేషం. ప్రధానంగా మణుగూరు మునిసిపాలిటీలో ఇంటిపన్నుల జారీ, కొత్త ఇంటినెంబర్ల కేటాయింపుల్లో అనేక అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శించి వినియోగ దారుల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూళు చేస్తున్నారని గట్టి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక పాలకవర్గం లేకపోవడంతో ప్రశ్నించేనాధుడు లేక అభివృద్ధి కార్యక్రమాల పేరిట నిధుల మళ్లింపులో సైతం అడిగేవారులలేక ఇష్టారా జ్యంగా అధికారులు నిధులు దుర్వి నియోగం చేస్తున్నారని సమాచారహక్కు చట్టం కమిష నర్ల నుంచి జారీ అయిన నోటీసులను బట్టి తెలుస్తుంది. పారిశుధ్యం పేరిట ఎడాపెడా కొనుగోలుచేసిన వాహనాల మూలంగా మునిసిపల్ నిధులు భారీ ఎత్తున దుర్వినియోగమైనట్లు సమాచారం. ఇటీవల మణుగూరు, భద్రాచలం మునిసిపాలిటీల పాలకవర్గాల ఏర్పాటుకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలంటే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో త్వరగా పాలకవర్గం ఏర్పాటుచేస్తే మణుగూరు మునిసిపాలిటీలో అవినీతికి చెక్‌పెట్టినట్లు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## ఆర్‌డీవోగా బాధ్యతలు చేపట్టిన ఆర్.రత్నకళ్యాణి

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీవో)గా ఆర్.రత్నకళ్యాణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా భద్రాచలం ఇంచార్జ్ సబ్‌కలెక్టర్ మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్‌కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి బుకే అందజేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. భద్రాచలం డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యలతో పరిష్కర దిశగా కృషిచేస్తామని అన్నారు.



# ఏరియా ఆసుపత్రిలో మెనూ క్రమం తప్పకుండా పాటించాలి

**-వచ్చిన ఫిర్యాదులు నిజం అయితే కఠిన చర్యలు తప్పవు**


**-గర్భిణీలకు సాధారణ ప్రసవం జరిగేలా చూడాలి**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్**



*భద్రాచలం ప్రభాతవార్త :*

భద్రాచలంలోని ఏరియా హాస్పిటల్‌కి వచ్చే రోగులకు వైద్యం ఎంత ముఖ్యమో వారికి మెనూ ప్రకారం తప్పనిసరిగా పౌష్టికరమైన ఆహారం అందే విధంగా సంబంధిత వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులకు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా కలెక్టర్ అనుదీప్ సంబంధిత వైద్యాధికారులకు ఆదేశించారు. శుక్రవారం భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి కొత్తగా నిర్మిస్తున్న వంటగది షెడ్ పనులు త్వరగా ప్రారంభించాలని అనంతరం ఎస్‌ఎన్‌సీయూ గది సంక్రమించని వ్యాధులు సంబంధించిన గదిని ప్రారంభించి, ఆస్పత్రిలోని ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం వంటశాల నిర్మాణం అయ్యేవరకు, పాత క్యాంటీన్‌ని ఉపయోగించుకోవాలని కొత్తగా నిర్మిస్తున్న మార్చురీ గదిని పరిశీలించి అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా చూడాలని, అనంతరం రక్తనిధి కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన రోగులకు రక్తం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి రవిబాబు సంబంధిత వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో ఉన్న ఏరియా ఆసుపత్రిలో మూడు రాష్ట్రాలకు సంబంధించిన నిరుపేదలైన గిరిజనులతో పాటు ప్రజలు వస్తూ ఉంటారని ప్రత్యేకించి డెలివరీలకు వచ్చే మహిళలకు నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని కానీ ఇక్కడ పరిస్థితులు చాలా వేరుగా ఉన్నాయని, పీహెచ్‌సీలో ఎక్కువ శాతం నార్మల్ డెలివరీ అవుతున్నాయని కానీ ఏరియా ఆసుపత్రిలో మాత్రం సక్రమంగా జరగడం లేదని ఇటువంటి పొరపాట్లు ఇకముందు జరగకుండా చూడాలని, అవసరమైతే సంబంధిత గౌనకాలజిస్టులను నియమించుకోవాలని అంతేకానీ పాత పద్ధతులను అవలంబించకుండా ప్రస్తుతం నడుస్తున్న విధానాలను పాటించాలని అన్నారు. అలాగే డాక్టర్లకు ప్రతినేల వేతనాలు అందే విధంగా చూడాలని, డాక్టర్లు ప్రతినెల వారికి సంబంధించిన రొపోర్టుసకాలంలో అందజేయాలని డాక్టర్ల అందించిన రిపోర్టును వెంటనే సంబంధిత పరవేక్షకుడు వారి యొక్క వేతనాలు గనక చేయకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే ఆరోగ్యశ్రీలో అన్ని రకాల వైద్యాలకు సంబంధించిన టార్గెట్ సంబంధిత వైద్యాధికారులు అందించాలని, ఈ ఏరియా ఆసుపత్రికి రేడియాలజిస్ట్ తప్పనిసరి త్వరలో ఆ పోస్టు కూడా భర్తీ చేయడానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని, ఏజెన్సీ ఏరియాలో పనిచేసే డాక్టర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి డాక్టరు అందుబాటులో ఉండే నిరుపేదలైన గిరిజనులకు వైద్యం చేసి వారి ప్రాణాలకు భద్రత కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో శానిటేషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ సంబంధించి శుభ్రత అనేది సంబంధిత కాంట్రాక్టర్ పర్యవేక్షించి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ఆసపత్రులకు సంబంధించిన ఏమైనా మరమ్మత్తులు ఉంటే డిసెంబర్ 15 నాటికి పూర్తి కావాలని, ఏజెన్సీ ఏరియాలో పనిచేసే డాక్టర్ల యొక్క వేతనాలు ఆగకుండా చూసి పేద ప్రజలకు తప్పనిసరిగా వైద్యం అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, డాక్టర్లు రాజశేఖర్‌రెడ్డి, కౌలాస్ మోహన్‌రెడ్డి, దేవిశ్రీ, గైనకాలజిస్టులు హిమజ, నవ్య, టిఎస్‌ఎంఐడిసిఏఈ సలీం, ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం ఏఈలు హరీష్, శ్రీనివాస్, భద్రాచలం తహాసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003364
బ్యూరో చీఫ్
సెల్ : 9059102555